# సూర్య

అనంతపురం | శ్రీ సత్యసాయి

గురువారం | 29 ఫిబ్రవరి 2024 | పేజీలు 11


తాడిపత్రిలో

# కౌన్సిలర్ల సంబరాలు

**ఎమ్మెల్యేకు తొత్తుగా వ్యవహరిస్తున్న కమిషనర్ బదిలీపై సంబరాలలో కౌన్సిలర్లు**

**కార్యాలయాన్ని శుద్ధి చేసి ముగ్గులు వేసి ఆనందం వ్యక్తం చేసిన కౌన్సిలర్లు**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోనే తాడపత్రిది ఓ ప్రత్యేకత. రాష్ట్రంలో ఎక్కడా లేని ప్రత్యేకతలు ఆ నియోజకవర్గానికి ఆ పట్టణానికి ఉన్నాయి. మున్సిపల్ కమిషనర్ బదిలీ అంశానికి సంబంధించి అక్కడి కౌన్సిలర్లు సంబరాలలో మునిగితేలారు. మున్సిపల్ కమిషనర్ రవి నీ బదిలీ చేస్తూ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో విషయం తెలుసుకున్న తాడపత్రి మున్సిపల్ కౌన్సిలర్లు బుధవారం ఉదయం కార్యాలయానికి చేరుకొని తులసి నీరు చల్లి కార్యాలయాన్ని శుద్ధి చేశారు. ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణలో కల్లాపి చల్లి రంగురంగుల రంగవల్లులతో కార్యాలయాన్ని అలంకరించారు. కార్యాలయానికి పట్టిన శని వదిలిందని ఆయన

మిగతా 4లో

పేదలను పీక్కు తింటున్న

# ప్రైవేటు వైద్యశాలలు

**అవసరం లేకున్నా మూడు నెలల క్రితం ఆరోగ్యశ్రీతో శస్త్ర చికిత్స**






**చేయి కూడా ఎత్తలేని పరిస్థితిలో బాధితులు**

**అవసరం లేకున్నా రాడ్ వేసి రూ.వేలకు వేలు కాజేసిన సాయి రత్న ఆసుపత్రి**

**బాధితుల ఆవేదన.. ఆసుపత్రి ఎదుట బైఠాయించి నిరసన**

**వారిపైనే కేసు నమోదు చేస్తామంటూ యాజమాన్యం దౌర్జన్యం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పేదలకు వరంగా మారాలని పథకాన్ని తీసుకువచ్చి పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించాలని చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ప్రైవేటు కార్పొరేట్ వైద్యశాలలు దానిని ఆసరాగా చేసుకుని లేని రోగాన్ని సృష్టించి అవసరం లేకున్నా శస్త్ర చికిత్సలు చేసి పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుకు తింటున్నారు. వారికి ఆయా శాఖల అధికారులు పూర్తి సహకారం అందిస్తుండడంతో వీరి వ్యవహారం మూడు పూలు ఆరు కాయలుగా గడిచిపోతోంది. అడిగేవారు దిక్కు లేక ఇష్టానుసారంగా వ్యవహరించుకుంటూ లక్షలకు లక్షలు దోచుకు తింటున్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి ఎవరి వాటా వారికి అందుతుండడంతో అందరూ

04



నేడు కళ్యాణదుర్గంలో

## అట్టహాసంగా అమిలినేని సురేంద్రబాబు రాక

**వివరాలను వెల్లడించిన అమిలినేని సురేంద్రబాబు**

**కళ్యాణదుర్గం ప్రజల శ్వాసగా ఉంటాను**

**వారి సమస్యల పరిష్కారమే తన ప్రథమ లక్ష్యం**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కళ్యాణదుర్గం అభ్యర్థిగా అమిలినేని సురేంద్రబాబును జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రకటించారు. దీంతో ఆయన నేటి నుంచి నిత్యం కార్యకర్తలతో ప్రజలతో మమేకం అయ్యేందుకు గురువారం కళ్యాణదుర్గం చేరుకొని అక్కడి నుంచే తన కార్యకలాపాలను కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అదేవిధంగా ఆయన గురువారం నుంచి పార్టీ శ్రేణులను కలవడం ప్రజలను కలవడం కోసం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళ్యాణదుర్గంలో భారీ ర్యాలీని ఏర్పాటు చేశారు. ఉదయం 9:30 గంటలకు పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. పదిన్నర గంటల సమయంలో కళ్యాణదుర్గం చేరుకుంటారు. 10 45 నిమిషాలకు సిపాయి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. 11 గంటల సమయంలో గొల్ల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు, 11.30 సమయంలో అక్కమ్మ ఆలయంలో పూజలు, 12 15 నిమిషాలకు టి సర్కిల్, 12 45 నిమిషాలకు వాల్మీకి సర్కిల్, మధ్యాహ్నం 1 గంటకు కళ్యాణదుర్గంలోని సెట్టూరు రోడ్డులోని బ్రహ్మయ్య స్వామి ఆలయం వద్ద ఉన్న నివాసంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

ఫ్లెక్సీలు కడుతూ విద్యుత్ షాక్‌తో

# వ్యక్తి మృతి

**మరో కార్మికుడికి తీవ్ర గాయాలు**

**బండారు శ్రావణి నివాసం వద్ద ఘటన**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని అరవింద నగర్ లో సింగనమల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ నివాసం వద్ద విషాదం చోటు చేసుకుంది. ఫ్లెక్సీలు కడుతున్న ఇద్దరు కార్మికులకు విద్యుత్ షాక్ తగలడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు వారి కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు ఇలా ఉన్నాయి. నగరంలోని మరువకొమ్మ కాలనీకి చెందిన సాకే రాజు(40), సలీం ఇద్దరు కార్మిక పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఫ్లెక్సీలు కట్టాల్సిన అవసరం ఉందని బుధవారం తెల్లవారుజామున వారిద్దరిని తీసుకెళ్లినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో ఫ్లెక్సీ కడుతున్న సాకే రాజు, సలీంలు ఫ్లెక్సీ ఉన్న ఫ్రేమ్ పైన వెళ్తున్న 11 కె.వి విద్యుత్ తీగలకు తగలడంతో ఒక్కసారిగా సాకే రాజు కుప్పకూలి పడిపోయాడు.

మిగతా 2లో

వైసీపీది దోపిడీ

# అరాచక పాలన

- కొత్త జీవోతో తాత ముత్తాతల నుంచి వచ్చిన భూములను దోచుకోవడానికి కొత్త పన్నాగం
- ఎన్నికల కోడ్ వచ్చేలోపు గ్రామాల్లో సొంత నిధులతో నీటి సమస్యను తీరుస్తా
- ధర్మవరం ఎమ్మెల్యేగా పోటీ చేసేది నేనే
- లక్ష మెజారిటీతో గెలుస్తా
- మాజీ ఎమ్మెల్యేగోనుగుంట్ల



రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం దోపిడి అరాచక పాలనతో విసిగిపోయారని దీంతో వచ్చే ఎన్నికల్లో వైయస్ జగన్‌ను తరిమి కొట్టడానికి ప్రజలు సన్నద్ధమయ్యారని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం ధర్మవరంలోని వ్యక్తిగత కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి జగన్ స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**ధర్మవరం మేజర్ న్యూస్:** వచ్చే ఎన్నికలలో ధర్మవరం ఎమ్మెల్యేగా పోటీ చేసేది నేనే లక్ష మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు. ఎన్నికల కోడ్ వచ్చే లోపు నియోజకవర్గంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందో పరిష్కరించేందుకు తాను సొంత నిధులు కేటాయిస్తున్నానన్నారు. వచ్చే ఎన్నికల్లో రాజధాని చుట్టూ ఉండే కృష్ణ గుంటూరు విజయవాడ జిల్లాలలో వైఎస్ జగన్కు డిపాజిట్లు కూడా రావు అన్నారు. వైఎస్ జగన్ రాష్ట్రంలో కొత్త జీవోను తీసుకొచ్చి రైతుల భూములను దోపిడీ చేయడానికి కొత్త పథకాన్ని రచించారు. తమ ఆధీనంలో ఉన్న భూముల్లోకి రెండు సంవత్సరాలు పోకపోతే ఆ భూములను ఎవరైనా ఆక్రమించుకోవచ్చునే నిబంధనలు పెట్టడం చూస్తుంటే జగన్ ఆయన ఎమ్మెల్యేలు రైతుల భూములను లాక్కోవడానికి ఈ వినూత్న పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. దీంతో తమ తాత ముత్తాతల కాలం నుంచి వ్యవసాయం చేసుకుంటున్న భూములకు కూడా ఎసరు పెట్టినట్లు అవుతుందన్నారు. ఈ దోపిడీ జీవోను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

మిగతా 02



# రైతన్నలకు అండగా ప్రభుత్వం

**మూడో విడత రైతు భరోసా, పీఎం కిసాన్ సొమ్ము జమ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

04

## శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో



బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి 2 సరితా హాజరై విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్టును ఫోర్ స్టేజెస్ ఆఫ్ వాటర్, ప్యూరిఫికేషన్ గ్లోబల్ వార్మింగ్ ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్, సోలార్ పవర్ ఇరిగేషన్ సిస్టం, ఎలక్ట్రిసిటీ, చంద్రయాన్ 3 ఈ ప్రాజెక్టును తిలకించి వారితో పలు ప్రశ్నలకు సమాధానం రాబట్టి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కుసుమ పుల్లారెడ్డి, రఘునాథ్ రెడ్డి ,రామకృష్ణారెడ్డి, కేశవరెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని మూడవ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞన్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు ఎంతో అకట్టుకున్నాయి. ప్రదర్శనలో ఉంచిన



ప్రాజెక్టులలో డిఎన్ఏ నమూనా, ఎకో ఫ్రెండ్లీ బ్రిక్స్, హైడ్రోఫోనిక్ పార్కింగ్, బ్లడ్ టెస్ట్ క్యాంప్, యాసిడ్ రైన్ వర్కింగ్ మోడల్, కిడ్నీ వర్కింగ్ మోడల్స్‌ను పాఠశాల డైరెక్టర్లు ఎంపీ శ్రీనివాసులు, సి.కరుణకర్, ప్రిన్సిపల్ జి.లావణ్యరామ్ లు పరిశీలించి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు సైన్స్‌లో తమ నైపుణ్యాన్ని, జ్ఞానాన్ని మరింత అభివృద్ధికి చేసుకోవాలని సూచించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పాఠశాల డైరెక్టర్లు అందచేశారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమని శ్రీ చైతన్య పాఠశాల సిఈఓ సంతోష్ రెడ్డి, డైరెక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ చైతన్య పాఠశాల సిఈఓ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ భారత భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ ని కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలియజేసారు. 1930 సివి రామన్ నోబెల్ బహుమతి అందుకున్నారని అలాగే భారత ప్రభుత్వం సివి రామన్ సైన్స్ సేవలకు గాను భారతరత్న పురస్కారంతో సత్కరించిందని విద్యార్థులకు తెలియజేశారు. డైరెక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను గుర్తించడానికి సైన్స్ ప్రాజెక్టు ఎంతగానో దోహదపడుతాయని అంతేకాకుండా విద్యార్థుల్లో వ్యక్తిత్వాన్ని పెంపొందించి సత్ప్రవర్తన కల్పించటానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. శాస్త్ర సాంకేతిక రంగంలో విద్యార్థులు రానించాలని సూచించారు. విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యతను వెకితీయటానికి ఇలాంటి ప్రాజెక్టులు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ఆవిష్కరిస్తూ వాటి పనితీరుపై విద్యార్థులు వివరించగా వారిని సంతోష్ రెడ్డి, రమణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సహకారంతో క్రికెట్ ప్రాక్టీస్ కోసం 'క్రికెట్ నెట్' ఏర్పాటు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సహాయ



సహకారాలతో బుధవారం క్రికెట్ నెట్ ప్రాక్టీస్ కొరకు ధ్యాన చంద్ స్టేడియం నందు క్రికెట్ నెట్ కట్టడం జరిగి జరిగింది. ఈ నెట్ కట్టడానికి హైదరాబాద్ నుంచి ఇద్దరు వ్యక్తులు రావడం జరిగిందని, మొత్తం క్రికెట్ నెట్ విలువ రూ.38వేలు మరియు సిమెంట్ పిచ్ తయారు కోసం రూ.20వేలు, ఐరన్ పైపుల విలువ మరియు లేబర్ ఖర్చు రూ.30వేలు పై నిర్మాణ ఖర్చులకు గాను పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించడం జరిగిందన్నారు. వీరందరూ అందించిన సహాయ సహకారాలతో క్రికెట్ నెట్ ఏర్పాటు చేయడం జరిగిందరి తెలిపారు. ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, ఉపాధ్యాయ బృందం అందరూ పూర్వ విద్యార్థులను అభినందించడం జరిగినది. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నెట్ డ్యామేజ్ కాకుండా విద్యార్థులు బాధ్యత తీసుకుని జాగ్రత్తగా వాడుకోవాల్సిందిగా విద్యార్థులకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిడి రాజశేఖర్ పాల్గొన్నారు.

## మురడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యత సదస్సు

**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మురడి గ్రామంలో మురడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ పుల్లయ్య ఆధ్వర్యంలో ఆర్థిక మరియు అక్షరాస్యత సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ పుల్లయ్య మాట్లాడుతూ సామాజిక భద్రత పథకాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన మరియు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన మరియు అటల్ పెన్షన్ యోజన మరియు డిజిటల్ లావాదేవీలు గురించి సంఘం సభ్యురాలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన 436 రూపాయలు సంవత్సరానికి చెల్లించాలి, 18 సంవత్సరాల నుంచి 50సంవత్సరాల వరకు సాధారణంగా మరణం పొందితే వీరికి లక్ష రూపాయలు యాక్సిడెంట్లు లో మృతి పొందితే 2 లక్ష రూపాయలు



వరకు బీమా పొందవచ్చు. యాక్సిడెంట్ అయ్యి అంగవికలమైతే లక్ష ఇరవై ఐదు వేలకు వరకు భీమ వర్తిస్తుందని పుల్లయ్య వెలుగు సీసీలకు, గ్రామ సంఘం లీడర్లకు, ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మురిడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ పుల్లయ్య, వెలుగు సిసి హనూక, గ్రామ సంఘం లీడర్లు, సభ్యురాలు, అనిమీటర్ బసవరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా డాక్టర్ రమణ నాయక్



**శింగనమల మేజర్ న్యూస్ :** శింగనమల సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షణ అధికారి, జనరల్ డాక్టర్. రమణ నాయక్ బదిలీపై జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి( మెడికల్ కాలేజీ)కు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా వెళ్ళనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ లో ఎంబిబిఎస్ పూర్తి చేయడం జరిగిందని,. నేడు అదే కాలేజీకి అసిస్టెంట్ ప్రొఫెసర్ గా వెళ్లడం చాలా సంతోషంగా ఉందన్నారు. సొంత జిల్లా అయినందున జిల్లా నలుమూలల నుంచి వచ్చే పేద ప్రజలకు వైద్యం అందించే అవకాశం లభించినందుకు చాలా గర్వంగా ఉందని తెలిపారు.

## ఫ్లెక్సీలు కడుతూ విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

మొదటి పేజీ తరువాయి

ఫ్రేమ్ లోకి విద్యుత్ ప్రసరించడంతో దానిని అంటిపెట్టుకొని ఉన్న సలీం విద్యుత్ షాక్ కు గురై ఎగిరి దూరంగా పడిపోయాడు. దీంతో వారితో పాటు పనిచేస్తున్న వారు వారిని గమనించి హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే సాకే రాజు మృతి చెందినట్లు నిర్ధారించారు. సలీం మెరుగైన వైద్య చికిత్సలను అందిస్తున్నట్లు వారు తెలియజేశారు. అతని పరిస్థితి విషమించడంతో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. దీంతో ఈ సంఘటన అత్యంత విషాదకరమని పలువురు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తమ కుటుంబానికి దిక్కు ఎవరు అంటూ వారు కన్నీటి పర్యంతం అవడంతో వారిని ఓదార్చే ప్రయత్నం చేసిన వారు కూడా కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సంఘటనకు సంబంధించి టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కర్ణాటకకు చెందిన 40టెట్రా ప్యాకెట్ల మద్యం స్వాధీనం



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వసగుడ్డం గ్రామం నందు హనుమేష్ అనే వ్యక్తి నుండి కర్ణాటకకు చెందిన 40 టెట్రా ప్యాకెట్స్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది. బుధవారం డి హిరేహల్ ఎస్సై సిబ్బందితో కలిసి గొడిసెలపల్లి గ్రామం నందు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా కర్ణాటక మద్యం అమ్మేవారిని మరియు రౌడీషీటర్ ల యొక్క ఇళ్ళ పరిసర ప్రాంతాలను తనిఖీ చేయడం జరిగింది. గ్రామం నందు గ్రామ సభ ఏర్పాటు చేసి ఎలక్షన్ల నందు ప్రశాంతంగా ఓటు హక్కును సద్వినియోగం పరుచుకోవాలని, ఎక్కడ గొడవలకు తావివ్వరాదని గ్రామసభ నిర్వహించడం జరిగింది.

## ప్రతిభ కనబరిచిన జోషిత్ రెడ్డి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణంలో స్కూల్ నందు బుధవారం విద్యార్థులకు సైన్స్ సంబంధించి ఆర్టు బొమ్మలు ఎంతో చక్కగా చేసి చూపించారు. అందులో భాగంగానే పట్టణంలో ఉన్నటువంటి ఆరవ తరగతి విద్యార్థి జ్యోషిత్ రెడ్డి ప్రతిభ సాధించడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. వీరితో పాటు విద్యార్థి తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు- జాగ్రత్తలపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల అవగాహన ర్యాలీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం ఆకుతోటపల్లి గ్రామంలో రోడ్ ప్రమాదాలు – జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమాలపై బుధవారం అవగాహన ర్యాలీ



నిర్వహించారు. ర్యాలీలో భాగంగా మూకాభినయ ప్రదర్శన రాధ స్కూల్, సేతు స్కూల్,ఎంపీపీ స్కూల్ , ఆకుతోతపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఎస్ కె యుక్యాప్స్ యన్ ఎస్ ఎస్ విభాగం–1 వాలంటీ ర్ల చేత బుధవారం ప్రదర్శన నిర్వహించారు. శ్రీ కృష్ణదేవరాయ ఫార్మాస్యూటికల్ సన్సెస్ ప్రిన్సిపాల్ జి.సోమశేఖర్, ప్రోగ్రాం ఆఫీసర్ పి.సత్య సౌమ్య, 70మంది వాలంటీర్లు పాల్గొనడం జరిగింది. ట్రాఫిక్ నియమాలు, ప్రజలు పాటించవలసిన జాగ్రత్తలు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎస్కేయూక్యాప్స్ విద్యార్థి యాజమాన్యానికి చెందిన రాజేంద్ర ప్రసాద్ కు అంకితం చేసినట్లు తెలిపారు.

## వైసీపీది దోపిడీ అరాచక పాలన

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పోలీసులను గుప్పెట్లో పెట్టుకొని నియోజకవర్గంలోని విలువైన భూములను ఆక్రమించి మూడు నుంచి నాలుగు వేల కోట్ల రూపాయలు దోపిడీ చేశారన్నారు. ఇవన్నీ చూస్తుంటే ధర్మవరంలో ప్రజా పాలనకు సమాధి కట్టి పాలెగాళ్ల రాజ్యానికి కేతిరెడ్డి నాంది పలికారన్నారు. వచ్చే ఎన్నికల్లో కేతిరెడ్డిని ఆయన బాధితులే తరిమి తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చే నాలుగైదు రోజుల్లో ఎన్నికల ప్రచారాన్ని తాడిమర్రి నుంచి మొదలెడుతున్నామని ఆ తర్వాత ముదిగుబ్బ బత్తలపల్లి ధర్మవరం పట్టణంలో ప్రచారం నిర్వహిస్తామన్నారు. సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేసేది నేనే లక్ష మెజారిటీతో గెలుపొందేది నేనే అంటూ ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డిష్ రాజు, అరవింద్ రెడ్డి, తుంపర్తి పరమేష్, చిలకం సూర్యనారాయణ రెడ్డి, దేవేంద్ర నాథ్ రెడ్డి, నారాయణస్వామి, రాప్తాటి రాము రాయల్, గోట్లూరు చంద్ర, సాహెబ్బి, సుజాత తదితరులు పాల్గొన్నారు



**వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి**

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ మండలం కేసీఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కణేకల్ టౌన్ కన్వీనర్ తిమ్మసముద్రం కేశవ రెడ్డి ఆహ్వానం మేరకు వారి సోదరి టి అశ్విని మరియు ఆర్.కిరణ్ కుమార్ రెడ్డిల వివాహంకు రాయదుర్గం నియోజకవర్గం వై.యస్.ఆర్ సీపీ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి హాజరై నూతన వధువులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఒకరిపై ఒకరు అన్యోన్యంగా కలకాలము వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రైతు విభాగ అధ్యక్షులు గౌని ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి, మాది రూరల్ బ్యాంక్ అధ్యక్షులు మారంపల్లి మారెన్న, రూరల్ బ్యాంక్ అధ్యక్షులు పైనేటి తిమ్మప్ప, ఆది సద్గురువు ఫర్టిలైజర్ చంద్రశేఖర్ రెడ్డి, రైతు సలహా సంఘం మండల అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి, యల్లప్ప రెడ్డి, లోకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో సైన్స్ ఎగ్జిబిషన్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో జియాలజి విభాగం లో జియా లాజికల్ సైన్స్ ఎగ్జిబిషన్ ను బుధవారం ఏర్పాటు చేశారు, ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ.సి.ఆర్. దివాకర్ రెడ్డి హజరై ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో భాగంగా విద్యార్థులు సౌరవ్యవస్థ, భూమి అంతర్భాగం, శిలాచక్రం, భౌమకాలమాన పట్టిక, వివృత గని, అగ్నిపర్వతాలు, భూకంపాలు, హిమాలయ పర్వతాలు, సముద్ర పొరలు, అంతర్భౌమ జలాలు, రిమోట్ సెన్సింగ్ మొదలైన వివిధ రకాల మోడల్స్ ను విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు హాజరయ్యి, ప్రదర్శించిన మోడల్స్ నీ వీక్షించి వాటి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జడ్జిలుగా డా.అమృతలక్ష్మి , డా.చంద్రశేఖర్ రెడ్డి వ్యవహరించి ఉత్తమంగా ప్రదర్శన కనబరిచిన ఆర్.గీతాంజలి, పి.శ్వేత, బి.తనూజ లను మొదటి ముగ్గురుగా నిర్ణయించి వారికి మేమొంటోలు, మెడల్స్ ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో డిబిటి స్టార్ కాలేజ్ కో–ఆర్డినేటర్ డా.పల్లవి, జియాలజి విభాగాధిపతి డా.పద్మశ్రీ , డా.నాగలక్ష్మి అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## జిల్లాలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్‌లు

**అన్ని సబ్ డివిజన్ల పరిధిలోని పలు గ్రామాలు, పట్టణ కాలనీలలో తనిఖీలు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా బుధవారం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు చేపట్టారు. సి.ఐ లు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులు పాత నేరస్తులు, రౌడీషీటర్లను మరియు కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల/ పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో మరియు పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానితుల వివరాలను లోతుగా చెక్ చేశారు. ఆయా గ్రామాలలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. గ్రామసభలు నిర్వహించి ప్రశాంతంగా జీవించాలని సూచనలు చేశారు. ఎలాంటి అల్లర్లకు వెళ్లకూడదని కోరారు. త్వరలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో గోడవలకు దూరంగా ఉండాలని. సమస్యలు సృష్టించినా, కారణమైనా చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు.

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు
## పాల్పడితే ఎవర్నీ ఉపేక్షించం

**పేకాటలో పట్టుబడిన ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసిన జిల్లా ఎస్పీ**

**మిగతా పేకాటరాయుళ్లతో పాటే సదరు హెడ్ కానిస్టేబుల్‌పై చట్టపరమైన చర్యలు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవర్నీ ఉపేక్షించమని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ స్పష్టం చేశారు. పేకాటలో పట్టుబడిన అనంతపురం ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ ను జిల్లా ఎస్పీ సస్పెండ్ చేశారు. వివరాలు... బుక్కరాయసముద్రం పోలీసు స్టేషన్ పరిధిలో కొందరు పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు నిన్న సాయంత్రం పక్కా సమాచారం అందింది. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు బుక్కరాయసముద్రం సి.ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆ పోలీసులు మరియు జిల్లా స్పెషల్ టీం దాడులు నిర్వహించారు. ఆసందర్భంగా 17 మంది పేకాటరాయుళ్లు పట్టుబడ్డారు. వీరి నుండీ రూ.31,600/- నగదు, 11 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ పట్టుబడిన వారిలో అనంతపురం ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ కూడా ఉన్నారు. మిగితా పేకాటరాయుళ్లతో పాటు సదరు ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ పై చట్ట పరమైన చర్యలు తీసుకున్నారు. ఏ.పి గేమింగ్ యాక్టు ప్రకారం కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అంతేకాకుండా శాఖాపరమైన చర్యలులో భాగంగా సదరు హెడ్ కానిస్టేబుల్ ను జిల్లా ఎస్పీ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. చట్ట వ్యతిరేక కలాపాలకు పాల్పడినా, అక్రమాలలో తలదూర్చినా లేదా పోలీసు వ్యవస్థకు చెడ్డపేరు వచ్చే విధంగా ఎవరు వ్యవహరించినా చర్యలు తప్పవని ఎస్పీ స్పష్టం చేశారు.

### చిట్టి బుర్రలతో గొప్ప ఆలోచనలు.. అబ్బురపరచిన సైన్స్ నమూనాలు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : చిట్టి బుర్రలతో విద్యార్థినీ, విద్యార్థులు వివిధ రకాల సైన్స్ నమూనాలను గొప్ప ఆలోచనలతో తయారు చేయడంతో పలువురుని ఆకట్టుకున్నాయని వక్తలు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సైన్స్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వెంకటప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు ఎంతో గొప్ప ఆలోచనలతో సైన్స్ నమూనాలు తయారుచేసి పలువురు ఆలోచించే విధంగా ఉన్నాయని అలాగే స్కూల్ విద్యార్థులు కూడా సైన్స్ నమూనాలను తిలకించారు. సైన్స్ వలన కలిగేటువంటి ప్రయోజనాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరంగా వివరించారు. ఇందులో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు సైన్స్ నమూనాలను తయారుచేసిన విధానం గురించి పలువురికి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహమ్మద్ రఫీ, ఉమాశంకర్ రామ్మూర్తి రాజశేఖర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఓటర్లలో చైతన్యం కోసం రాజకీయ పార్టీల నుంచి సహకారం అవసరం



పుట్టపర్తి మేజర్ న్యూస్: 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులం దరిని ఓటరుగా నమోదు చేస్తున్నామని, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం లో ఎన్నికల అంశాలపై వివిధ రాజకీయ పార్టీ ప్రతిని ధులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్ ఓ కొండయ్య, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతిని ధులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతులను పరిశీలించి, తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, అవసరమైన చోట్ల మొబైల్ టాయిలెట్ ల కోసం ప్రతిపాదన చేస్తున్నామన్నారు. జిల్లాలో 1561 పోలింగ్ కేంద్రాల ఉన్నాయని, జిల్లాలో 2 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మడకశిర, పెను గొండ, హిందూ పురం నియోజకవర్గాలకు సంబంధించి, లేపాక్షి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. మడకశిర నియోజకవర్గానికి సంబంధించిన గురుకుల పాఠశాల నందు సెకండ్ ఫ్లోర్ ను ఎంపిక చేయడం జరిగిందని, హిందూపురం నియోజక వర్గానికి సంబంధించి మొదటి అంతస్థను, పెనుగొండ నియోజకవర్గం సంబంధించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గ్రౌండ్ ఫ్లోర్ ను కౌంటింగ్ కేంద్రాలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. గోరంట్లలోని మాంటిస్సోరి పాఠశాలలో మూడు నియోజకవర్గాలకు కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిం దని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గానికి గ్రౌండ్ ఫ్లోర్,ధర్మవరం నియోజకవర్గానికి ఫస్ట్ ఫ్లోర్, కదిరి నియోజకవర్గానికి సంబంధించి సెకండ్ ఫ్లోర్ ను ఎంపిక చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ సమయంలో గట్టి భద్రత చర్యలు చేపట్టడం జరుగుతుందని,176 రూట్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మడకశిర నియోజకవర్గానికి సంబంధించి 237 పోలింగ్ కేంద్రాలు, హిందూపురం 253, పెనుగొండ 265, పుట్టపర్తి 238, ధర్మవరం 287, కదిరి కి 281 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నియోజకవర్గాల ఎన్నికలకు అధికారులకు తెలియజేయాలన్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో సుమారు 12,000 మంది సిబ్బం దిని నియమించుచున్నామన్నారు. అదేవిధంగా ఫారం 6 ద్వారా నూతన ఓటర్లు నమోదు, ఫారం 7, 8 ద్వారా చిరునామా మార్పులు వంటి అంశాలపై మార్పులు చేస్తామన్నారు.మార్చి 2న మరలా రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆరోజున రాజకీయ పార్టీ ప్రతినిధులు కచ్చితంగా సమావేశానికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ప్రతినిధి ఇంతియాజ్, గంగాధర్, పెద్దన్న, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి గంగాధర్, టిడిపి పార్టీ ప్రతినిధి మనోహర్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి సుబ్బరాయుడు, జనసేన పార్టీ ప్రతినిధి అబ్దుల్, రాజకీయ పార్టీ ప్రతినిధి నాగరాజు, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, కదిరి ఆర్డీవో వంశీకృష్ణ, ధర్మవరం ఆర్డీవో వెంకట శివ సాయి రెడ్డి, మడకశిర నియోజకవర్గ ఎన్నికల అధికారి గౌరీ శంకర్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉపాధి పనులు లేక కూలీలు వలసలు

**రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలి**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నరాయుడు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులు లేక వ్యవసాయ కూలీలు వలసలు వెళ్తున్నారని వలసలు వెళ్లేటప్పుడు అనేకమంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం, గాయపడడం జరుగుతుందని ప్రభుత్వం తక్షణమే గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని సిపిఐ పార్టీ అనుబంధ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి చెన్న రాయుడు డిమాండ్ చేశారు. బుధవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి సంబంధించి అనేక నిబంధనలు ఉండటం వల్ల కూలీలు పనులు చేయడానికి వెళ్లడం లేదన్నారు. అంతేకాకుండా ఉపాధి పనులకు సంబంధించి కూలీ ధర కూడా గిట్టడం లేదని చేసిన పనులకు కూడా సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాల్లో పనులు కోసం వెళ్తున్నారని ఈ సందర్భంగా అనేక మంది ప్రమాదాల్లో మృతి చెందడం మరియు తీవ్రంగా గాయపడడం జరుగుతుందని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. వజ్రకరూరు మండలానికి చెందిన 40మంది కూలీలు గత నాలుగు రోజుల క్రితం వలస వెళుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారని వీరిలో 12 మందికి తీవ్ర గాయాలు అయ్యాయని వీరందరిని కూడా ప్రభుత్వం అన్ని విధాల ఆదుకో వాలని అన్నారు. గాయపడ్డ ప్రతి ఒక్కరికి 5లక్షల రూపాయలు పరిహారాన్ని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కూలి రేట్లు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచాలని, వ్యవసాయంలో యాంత్రీకరణ పెరిగి పని దినాలు తగ్గిపోయాయని, పనుల్లేక కూలీలు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఏడాదికి ప్రతి కుటుంబానికి 200రోజులు పని కల్పించాలని కోరారు. ఉపాధి హామీ నిర్వహణ లోప భూయిష్టంగా ఉందని, అవినీతి అక్రమాలకు తావు లేకుండా ఉపాధి హామీని చట్టాన్ని అమలు చేయాలని, పనికి అవసరమైన పనిముట్లు పంపిణీ చేయాలని, పనిచేసే చోట కూలీలకు సౌకర్యాలు కల్పించాలని, వెంటనే అన్ని గ్రామాలకు ఉపాధి హామీ పనులు ప్రారంభించి కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



### ఉదారతను చాటుకున్న
## వైసిపి మండల ఇంచార్జ్

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :మండలం పరిధిలోని వెంకటాపురం గ్రామ పంచాయతికి వైయస్సార్సీపి మండల ఇంచార్జ్ ఆలూరు రమణారెడ్డి తన సొంత నిధులతో రూ. 65,000 విలువచేసే వీధి దీపాలు వితరణ చేసి తన ఉదారతను చాటుకున్నాడు . అదే గ్రామానికి చెందిన కొందరు నాయకులు వీధి దీపాలు సరిగా వెలగడం లేదని గ్రామంలో రాత్రిసమయాల్లో చీకటి వాతావరణం తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. దీనిపైన స్పందించిన రమణారెడ్డి వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో చేదుల్ల గ్రామ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, జెసియస్ మండల కన్వనర్ పసలూరు బయపరెడ్డి, వెంకటాపురం ఎంపీటీసీ కుల్లాయప్ప, దయ్యాలకుంటపల్లి, ఎంపీటీసీవెంకట శివారెడ్డి,, యువజన నాయకులు పూలరంగ, నాయకులు బాలకృష్ణారెడ్డి,శంకరరెడ్డి, బాలనాగిరెడ్డి, బుశ్య శృంగం రెడ్డి, సన్నప్పయ్య, జయప్ప,పుల్లన్న, నాగముని, చికెన్ నారాయణస్వామి, రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పలు కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని, అందులో భాగంగానే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీలో ప్రజల అవసరాల కోసం సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఉరవకొండ సర్పంచ్ మీనుగ లలిత, పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు మీనుగ బసవరాజ్ అన్నారు. పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ బాలాంజనేయ స్వామి ఆలయం వద్ద రూ.2లక్షల ఎఫ్ ఎఫ్ సి నిధులతో చేపట్టిన సిమెంటు రోడ్డు నిర్మాణానికి సర్పంచు లలిత ఆధ్వర్యంలో బుధవారం భూమి పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, స్థానిక నాయకులు ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జోగి వెంకటేష్, జోగి భీమన్న, జోగి హనుమంతు, అమర్నాథ్ తదితరులతో కలిసి ప్రత్యేక పూజలు జరిపి సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని , నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగదాల అంజి, ప్రకాష్, పాఠశాల చైర్మన్ శర్మాస్, శ్రీనివాసులు, రంగప్ప, రామకృష్ణ, బేల్దారి శర్మాస్, రామిరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.



# తాడిపత్రిలో కౌన్సిలర్ల సంబరాలు

మొదటి పేజీ తరువాయి

గ్రహణం వీడడంతో కార్యాలయాన్ని శుద్ధి చేయాల్సిన పరిస్థితి నెలకొందని వారు తెలిపారు. అనంతరం వారు మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆయన షాడో కు తొత్తుగా వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్ బదలి అవ్వడంతో తాడపత్రి పట్టణానికి పట్టిన గ్రహణం వీడిందని తెలియజేశారు. దేశంలోనే స్వచ్ఛభారత్ లో అవార్డులు రివార్డులు దక్కించుకున్న తాడపత్రి మున్సిపాలిటీ ఎమ్మెల్యే ఆదేశాలతో భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. తాడపత్రి మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుంటే ప్రతి అంశంలోనూ అడ్డుకొని మున్సిపాలిటీని అభివృద్ధి చేయకుండా అడ్డుకున్న నీచ చరిత్ర ఆయనదని వారు మండిపడ్డారు. మరో రెండు నెలల్లో ఎమ్మెల్యే గ్రహణం కూడా వేడుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. తాడపత్రి లో ప్రతి వార్డులో జరగాల్సిన అభివృద్ధిని అడ్డుకొని వారు అనుక్షణం తాడపత్రి కి పట్టిన గ్రహణం అని పట్టణాన్ని అభివృద్ధి కాకుండా అడ్డుకుంటున్నారని వారి చర్యలను తప్పు పట్టారు. నగరాన్ని అభివృద్ధి చేసే కమిషనర్ కావాలంటూ వారు డిమాండ్ చేశారు.

## నూతన విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** వజ్రకరూరు మండల పరిధిలోని మేజర్ పంచాయతీ అయిన కొనకొండ్ల గ్రామంలో రూ. 75లక్షల వ్యయంతో నిర్మించిన నూతన విద్యుత్ ఉపకేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి విద్యుత్ ఉపకేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గంలో విద్యుత్ కోతలు లేకుండా, విద్యుత్ లోడ్ తగ్గించే విధంగా 10గ్రామాలకు ఒక ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ నిర్మిస్తున్నందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతము ప్రారంభించిన కొనకొండ్ల విద్యుత్ సబ్ స్టేషన్ ద్వారా దాదాపు వజ్రకరూరు మండలంలో 10 గ్రామాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా మరియు ముఖ్యంగా వ్యవసాయదారులకు నాణ్యమైనటువంటి విద్యుత్ అందించడానికి వీలవుతుందని, అలాగే నియోజకవర్గంలో తాను ప్రతిపాదించిన విద్యుత్ సబ్ స్టేషన్లు ఇంకా కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ స్టేషన్ నిర్మించే శ్రీ శిరిడి సాయి ఎలక్ట్రికల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎలక్ట్రికల్ డిఈ రాజశేఖర్, డిప్యూటీ ఏడి మహేష్, ఏఈ షెక్షవలి, గ్రామ సర్పంచ్ ఇందిరమ్మ, ఎంపీటీసీలు పాపన్న, ముద్దయ్య, మునయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు రమణా రెడ్డి, తిప్పారెడ్డి, శంకర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.





## పట్టణంలో తాగునీటి ఎద్దడి పరిష్కారానికి కృషి

### కాలనీల్లో బోర్వెల్ సిస్టం ట్యాంకుల ఏర్పాటుకు భూమి పూజ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి పరిష్కారానికి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి కృషి చేస్తున్నారని, అందులో భాగంగా పట్టణంలో అవసరమున్న ప్రతిచోట బోర్వెల్ సిస్టం ట్యాంకుల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఉరవకొండ సర్పంచ్ మీనుగ లలిత, పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు మీనుగ బసవరాజ్ అన్నారు. ఎనిమిదవ వార్డు బసవేశ్వర కాలనీ, 9వ వార్డు పాతపేట బీరప్ప ఆలయం వద్ద సర్పంచ్ మీనుగ లలిత వైకాపా శ్రేణులతో కలిసి బుధవారం బోర్వెల్ సిస్టం ట్యాంకుల ఏర్పాటుకు ప్రత్యేక పూజలు పూజలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొడికి గోవిందు, పార్టీ సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్నతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. రెండు బోర్వెల్ సిస్టం ట్యాంకుల ఏర్పాటుకు రూ 3 లక్షల పంచాయతీ నిధులను ఖర్చు చేస్తున్నట్లు ఉరవకొండ సర్పంచ్ తెలిపారు. కాలనీల్లో బోర్వెల్ సిస్టం ట్యాంకులు ఏర్పాటు చేయడంతో కాలనీవాసులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కురుబ లక్ష్మీదేవి, కురుబ ప్రకాష్, వన్నూరు సాబ్, పచ్చి రవి, జయ రాములు, నాగరాజు నాయక్, స్థానికులు పాల్గొన్నారు.

# రైతన్నలకు అండగా ప్రభుత్వం

### మూడో విడత రైతు భరోసా, పీఎం కిసాన్ సొమ్ము జమ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వరుసగా ఐదవ ఏడాది.. వైఎస్సార్ రైతు భరోసా- పీఎం కిసాన్ పథకం కింద ఈ ఏడాది మూడవ విడతగా రూ.2 వేల చొప్పున 53.58 లక్షల మంది రైతన్నల ఖాతాల్లో రూ.1,078 కోట్లను మరియు వరుసగా నాలుగో ఏడాది సున్నా వడ్డీ పంట రుణాలు కింద రబీ 2021-22,ఖరీఫ్ 2022కి సంబంధించి ఋణాలు తీసుకొని సకాలంలో చెల్లించిన 10,78,615 మంది రైతన్నలకు రూ.215.98 కోట్ల వడ్డీ రాయితీ సొమ్మును బటన్ నొక్కి నేరుగా రైతన్నల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ మీసాల రంగన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఉమాదేవి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ వరుసగా ఐదవ ఏడాది వైఎస్సార్ రైతు భరోసా- పీఎం కిసాన్ పథకం కింద 2023-24వ ఏడాది మూడవ విడతగా రూ.2 వేల చొప్పున జిల్లాలో 2,94,353 మంది రైతన్నల ఖాతాల్లో రూ.59.01 కోట్ల లబ్ధి జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు కింద రబీ 2021-22, ఖరీఫ్ 2022 కి సంబంధించి ఋణాలు తీసుకొని సకాలంలో చెల్లించిన 83,534 మంది రైతులకు రూ. 17.25 కోట్ల లబ్ధి కలగడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతులకు అన్ని విధాల అండగా నిలుస్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి విత్తనం నుంచి పంట విక్రయం వరకు రైతులకు తోడుగా నిలుస్తూ వారి కుటుంబాలను ఆదుకుంటున్నారన్నారు.



కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కుందుర్పి మండలం నిజవల్లి గ్రామానికి చెందిన రైతు ఎన్.బాబు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రితో మాట్లాడారు. రైతు మాట్లాడుతూ మీతో ఇలా మాట్లాడుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. నాకు వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు కింద వడ్డీ రాయితీ 3,650 రూపాయలు లబ్ధి కలిగింది. మా కుటుంబానికి 3.38 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు పెట్టుబడి సాయం కింద ఖరీఫ్ ప్రారంభంలో మే నెలలో 7,500 రూపాయలు, అక్టోబర్ నెలలో 4,000 రూపాయలు, జనవరి- ఫిబ్రవరిలో 2 వేల రూపాయల సాయం అందించడం పట్ల చాలా సంతోషంగా ఉంది. నాలుగేళ్లలో 50వేల రూపాయలు అందించారు. నా కుటుంబం అమ్మఒడి కింద 60,వేల లబ్ది పొందింది. ఉన్నతి పథకం కింద 30వేల రూపాయలు, జగనన్న తోడు పథకం, ఇలా అన్ని పథకాల కింద ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి మా కుటుంబం 3,42,150 రూపాయల లబ్ది పొందాము. అనంతరం రైతులకు వైఎస్సార్ రైతు భరోసా- పీఎం కిసాన్ (2023-24) 3వ విడత కింద రూ. 59.01 కోట్ల మెగా చెక్ ను, వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు కింద రూ. 17.25 కోట్ల మెగా చెక్‌లను జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్పర్సన్, తదితరులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు వన్నూరమ్మ, ఎడిసిసి బ్యాంకు మాజీ చైర్ పర్సన్ పామిడి వీరాంజనేయులు, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, రైతన్నలు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలను పీక్కు తింటున్న ప్రైవేటు వైద్యశాలలు

మొదటి పేజీ తరువాయి

గప్ చుప్ గా వ్యవహరిస్తున్నారు.

వివరాల్లోకి వెళితే కల్లూరు గ్రామానికి చెందిన చింతల చిదంబరి వరలక్ష్మి దంపతులు గత ఏడాది డిసెంబర్ 20వ తేదీన గుత్తి సమీపంలోని మార్నేపల్లి వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి గాయాలవ్వడంతో నగరంలోని సాయిరత్న ఆసుపత్రికి వచ్చారు. అదే నెల 21వ తేదీన వారికి అక్కడి వైద్యులు చేతికి ఉన్న ఎముకలు పూర్తిగా విరిగిపోయాయని శస్త్ర చికిత్స చేసి స్టీల్ రాడ్స్ అమర్చాల్సి ఉంటుందని వారికి తెలిపారు. దీనికి సంబంధించి ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని ఎలాంటి ఇబ్బంది ఉండదని వారికి భరోసా కల్పించడంతో అదే రోజు వారికి శస్త్ర చికిత్సను చేశారు. గడిచిన కొద్ది రోజుల తర్వాత తీవ్ర నొప్పి వస్తుండడంతో ఆసుపత్రి వర్గాలను సంప్రదించారు. వారి బాధలను చెప్పుకున్న వారిని కసురుకుంటూ అక్కడి సిబ్బంది వారిని సూటిపూటి మాటలతో తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. వారు చెప్పే ఏ విషయాన్ని కూడా పట్టించుకోకుండా వారి మీదనే దౌర్జన్యం చేశారు. దీంతో ఆ దంపతులిద్దరూ తప్పని పరిస్థితుల్లో మరో వైద్యుడిని సంప్రదించగా ఆయన ఈ చిన్నపాటి గాయానికి ఎలాంటి శస్త్ర చికిత్స అవసరం లేదంటూ తెలియజేశాడు. వారు తమ ఇంటికి చేరుకున్న అనంతరం శస్త్ర చికిత్స చేసుకొని వేసిన రాడ్లల్లోని నట్లు ఊడిపోవడంతో తీవ్ర నొప్పితో సాయి రత్న ఆసుపత్రికి చేరుకోగా ఇలా ఎందుకు చేశారని ప్రశ్నించడంతో వారినే దుర్భాషలాడుతూ ఇబ్బందులకు గురి చేసినట్లు వారు వాపోయారు. తీవ్ర నొప్పి అవుతుందని చెప్పినా కూడా తమ బాధను పట్టించుకోకుండా తమ మీదనే దుర్భాషలాడుతూ తమను ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తమకు వైద్యాన్ని అందించాలని కోరగా వారు కసురుకొన్నారు. బుధవారం ఆసుపత్రి వద్దకు జై భీమ్ పార్టీ ప్రతినిధి నరేష్ తో కలిసి వారు ఆసుపత్రిలో ఉన్న వైద్యురాలిని అడగగా ఆమె వారిపై దుర్భాషలాడుతూ ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని మీపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానంటూ



బెదిరింపులకు దిగింది. దీంతో బాధితులు నిస్సహాయ స్థితిలో ఆసుపత్రి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. తమ మీదనే వ్యతిరేకత చూపుతారా అంటూ యాక్షన్ లోకి దిగిన అక్కడి వైద్యురాలు కళ్ళు తిరిగినట్లు పడిపోయి నటనతో వారిని భయభ్రాంతులకు గురిచేసింది. అనంతరం అక్కడి నుంచి నగరంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి వారి మీదనే తప్పుడు ఫిర్యాదు చేసి అక్కడికి పోలీసులను వారి సిబ్బందిని పంపి బెదిరించే ధోరణితో వ్యవహరించింది. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని నిరసన తెలుపకుండా పోలీస్ స్టేషన్కు రావాలని తాము ఫిర్యాదు స్వీకరించి న్యాయం చేస్తామని చెప్పారు. ఫిర్యాదు ఉన్నతాధికారులకు వినతి పత్రాలు ఎన్ని చేసిన తమకు న్యాయం జరుగుతుందా అంటూ వారు ప్రశ్నించారు. దీనికి పోలీసుల వద్ద సమాధానం లేక బిత్తర మొహం పెట్టారు. గంటల తరబడి అక్కడే నిరసన తెలిపిన వారిని బుజ్జగించి రాత్రి అక్కడి నుంచి పోలీసులు పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి అక్కడ పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ అంశానికి సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని సంప్రదించాలని ప్రయత్నించిన ఆమె స్పందించకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వారంతా ఒకే కుటుంబం అని కేవలం నిరసన తెలుపుతూ ఎలాంటి ఇబ్బంది ఉండదని తాము ముందే వారితో మాట్లాడామని వైద్యురాలు వారిని బెదిరించింది. ఈ అంశానికి సంబంధించి అనేకసార్లు నగరంలో ఇలాంటి వ్యవహారాలు కొనసాగుతున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిమ్మకు నీరతనట్లు వ్యవహరించడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వైద్యశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## టైలర్లను అన్ని విధాల ఆదుకోవాలి

### టైలర్స్ డే సందర్భంగా సంబరాలు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** టైలర్స్ డే సందర్భంగా స్థానిక శ్రీ చైతన్య దేవాలయం ఆవరణంలో మండలంలోని టైలర్స్ అంతా కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఒక మనిషి మనకు ఇచ్చిన బట్టతో మనము కుట్టిన షర్టు ఆ మనిషి మనకు ఇచ్చిన గుడ్డ ముక్కను దానికి ఒక రూపం కల్పిస్తున్నామని అన్నారు. నేటి సమాజంలో టైలర్లకు ఆదరణ కరువైందన్నారు. విచ్చలవిడిగా ఆన్లైన్, రెడీమేడ్ రావడంతో కొంతమంది టైలర్లకు పని లేకుండా చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం



వీటికి సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ క్రాంతి, చిక్కన్న, జిఎం భాష, బద్రి, వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నీరు అందించి ఎండుతున్న చీని చెట్లను కాపాడండి

### – ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మెంబర్ నెరమెట్ల ఎల్లన్న

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రైతులు అప్పులు చేసి బోర్లు వేసి చీని పంటలు పెట్టుకున్నారని, ప్రస్తుతం భూగర్భ జలాలు ఇంకిపోయి చిని చెట్లు ఎండిపోతున్నాయని, రైతులను ఆదుకోవాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న జిల్లా కలెక్టర్ ను కోరారు. బుధవారం ఆయ



న గార్లదిన్నె మండలం ముకుందాపురం గ్రామంలో ఎండుతున్న చిన్ని తోటలను పరిశీలించారు. యల్లన్న ఎల్లన్న మాట్లాడుతూ గ్రామంలో దాదాపుగా వెయ్యి మంది రైతులు ఛీనీ పంట ద్వారా జీవనోపాధి పొందుతున్నారన్నారు. గ్రామంలో బోర్లు ఎండిపోవడంతో భూగర్భ జలాలు ఇంకి పోవడం నీటిమట్టం తగ్గడంతో బోర్లన్నీ ఎండిపోయాయని తెలిపారు. దీంతో పంటల కు తడలు లేక చీనీ చెట్లు ఎండిపోతుంటే రైతులు చెట్లకు నీళ్లు సరిపడా చేసుకోవడానికి రోజుకు రూ.10వే లు నుంచి రూ. 20 వేలు ఖర్చు పెట్టుకొని నీటిని సరఫరా చేస్తున్నారన్నారు. ఈ సమస్యను వెంటనే జిల్లా అధికార యంత్రాంగం స్పందించి రైతుల కష్టాలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్నారు. గ్రామంలో పంట నష్టపరిహారంపై రెవెన్యూ హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు గ్రామాన్ని సందర్శించి, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నీటి సరఫరా చేయడానికి ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర నాయకులు రామాంజనేయులు కోదండ రాముడు, కోదండ రాముడు, రవిశంకర్, ఎర్రి స్వామి, ముకుందాపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శంఖరావం సభా స్థలాన్ని పరిశీలించిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి

మడకశిర మేజర్ న్యూస్: ఎన్నికల సమర భేరిలో టిడిపిని అధికారంలో తేవడమే లక్ష్యంగా చేసుకొని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావ డంలో భాగంగా



శంకారావ సభలను ఏర్పాటు చేస్తూ వస్తున్న విషయం విధితమే.ఇందులో భాగంగానే మార్చి 6 న మడకశిర పట్టణ పరిధిలో తలపెట్టిన శంకారావ సభకు నారా లోకేష్ హాజరవు తున్నారు. ఈ నేపత్యంలోనే మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆయన తనయుడు నియోజకవర్గ ఉమ్మడి టిడిపి, జనసేన పార్టీల అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ లు బుధవారం సభ నిర్వహించ తలపెట్టిన ప్రాంతాన్ని ఉమ్మడి పార్టీ శ్రేణులు మాజీ ఎంపీపీలు అచ్చ్వత రామప్ప, అరుణ ఆదినారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, మాజీ మండల కన్వీనర్ రామాంజ నేయులు, పార్లమెంటు రైతు సంఘం అధ్యక్షుడు ఉగ్ర నరసింహ, నరసేగౌడ్ , హనుమంతేగౌడ్, తదితరులు పరిశీలిం చారు.

## మూఢనమ్మకాలు తగ్గాలంటే శాస్త్ర ప్రచారమే మార్గం

కదిరి, మేజర్ న్యూస్ : జాతీయ సైన్స్ దినోత్సవం అంటే సర్ సివి రామన్ పుట్టినరోజు కాదని, ఆయన రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న రోజు అని మూఢనమ్మకాలు తగ్గాలంటే శాస్త్ర ప్రచారమే సరైన మార్గ మని, జనవిజ్ఞాన వేదిక విద్యార్థులకు ప్రతి ఏడాది సైన్స్ చెకుముకి పరీక్షలు, సామాన్య ప్రజానీకంలో అవగా హన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్య పరుస్తోదని జనజ్ఞాన వేదిక జిల్లా



ఉపాధ్యక్షులు బి నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కదిరి మండలం పట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జన విజ్ఞాన వేదిక కదిరి శాఖ ఘనంగా నిర్వ హించారు. నరసారెడ్డి అబ్బురపరిచే ఇంద్ర జాల ప్రదర్శన చేశారు. నాలుగు పై కర్పూరం వెలిగించడం, విద్యా ర్థులతో వెలిగించడం, చేశారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానో పా ధ్యాయులు సుకుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు నాగభూషణం, రమేష్, రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురంలోని స్థానిక రామన్ స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు బుధవారం కొలహాలంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రామన్ స్కూల్ కరెస్పోడెంట్ రామన్ మాస్టర్ పాల్గోన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు తిరుమల దేవి, ఆశ, నస్రత్ ఇతర



ఉపాధ్యాయుల దినోత్సవం ఆధ్వర్యంలో పిల్లలు తమ ప్రాజెక్ట్స్ లను ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ప్రశంసించారు.

## నీటిని విడుదల చేసిన వైసిపి సమన్వయకర్త మక్బూల్అహ్మద్

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండ లంలోని పట్నం గ్రామం వద్ద గురువారం కృష్ణా జలాలను హంద్రీనీవా కాలువ ద్వారా తలుపుల మండలానికి కదిరి నియోజ కవర్గ వైసీపీ సమన్వయకర్త బిఎస్ మక్బుల్ అహ్మద్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. అనంతరం బిఎస్ మక్బుల్ అహ్మద్ మాట్లాడుతూ రెండు రోజుల్లో తలుపుల, మండలానికి కృష్ణా జలాలు చేరుకుం టాయని తెలిపారు. అలాగే ఎన్ పి కుంట కుంట, గాండ్లపెంట మండ లాలకు సైతం నీటిని అందిస్తామ న్నారు. తలుపుల మండలం లోని ఓబులరెడ్డిపల్లి గ్రామ స్తులు కోరిక తీరుస్తు న్నందుకు తనకెంతో సంతోషంగా ఉందన్నారు. తలుపుల, ఎన్.పి.కుంట మండ లాల్లో రాబోవు ఎకరం కూడా ఒక ఎకరం కూడా పంట ఎండ కుండా నీరుస్తామ న్నారు. అడిగిన వెంటనే మూడు మండలాలకు తాగు సాగునీటిని విడుద లకు సహకారం అందిం చిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు పేర్కొ న్నారు. రైతు సంక్షేమం కోసం పనిచేసేది జగన న్న ప్రభుత్వం అని, రైతులకు మరిన్ని సంక్షేమ



పథకాలు అందించడానికి జగ నన్న రెండోసారి అ ధికారం చేపట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, నాయ కులు వజ్ర భాస్కర్ రెడ్డి, పరికి సాదిక్, సాదత్ అలీ ఖాన్ తలుపుల సర్పంచ్ రఫీ నాయక్, ఇతర వైసిపి నాయకులు పాల్గొ న్నారు.

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం..

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శీతిరెడ్డి పల్లి సమీపంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సి పల్ ప్రభాకర్ మాట్లా డుతూ మార్చి 1 తేది నుండి 15 వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. ప్రభా కర్ ఛీఫ్ సూపరిం టెండెంట్, శశీకళ డిపార్ట్మెంట్ ఆఫీసర్ కదిరి బాలికల జూనియర్ కళాశాల నుండి నియమిం చినట్లు ఆయన తెలిపారు.ఇప్పటికే ఇంటర్ ప్రశ్న పత్రాలు 3 సెట్లు స్థానిక పోలీస్ స్టేషను లో భద్రపరిచా మన్నారు. పరీక్షలకు కళాశాల విద్యార్థులతో పాటు,మోడల్ కళాశా ల, కె.జి.బి.వి. విద్యా ర్థులు ఆమడగూరు కళాశాల లో మొదటి సంవత్సరం 124 మంది,రెండవ సంవ త్సరం 98 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గం టల వరకు జరుగు తాయి. ఒక అరగంట ముందు 8:30 గంటలకే విద్యార్థులు పరీక్ష కేంద్రంలో హాజరు కావాలన్నారు .పరీక్షలకు అవసరమైన మౌలిక సదుపాయాలు త్రాగు నీరు, బెంచులు, విద్యుత్ బల్బులు ఏర్పాటు చేశారు. ఎటువంటి అవకత వకలు, మాస్ కాపి యింగ్ జరగకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నా రు. పరీక్షలు ప్రారంభం నుండి పరీక్షలు ముగిసే వరకు పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుం దన్నారు. ముందుగా విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ అని ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపక సిబ్బంది తెలిపారు.

## సామాన్యుడి సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని మోడీ పాలన

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: దేశంలోని పేద, సామా న్యుని సంక్షేమం కోసమే ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన సాగుతోందని, సామాన్యునికి రైలు సేవలు మరింతగా అందా లన్నా ఆశయంతో, ప్రస్తుతం అమలు అవు తున్నా సెకండ్ క్లాస్, ఆర్డినరీ చార్జీలను పునరుద్ధరణ చేప ట్టడం హర్షనీయమని బిజెపి రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్ పేర్కొ న్నారు. సామాన్యులు పేదల రవాణా వాహనంగా గుర్తింపు పొంది అధికంగా వినియోగించే రైల్వేల అభివృద్ధి, ప్రయా ణికుల వసతుల కల్ప న, రైల్వే లైన్లు, విద్యు దీకరణ, అండర్, ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలు, రైల్వే స్టేషన్ల ఆధునిక సౌకర్యాలు కల్పనా వంటివి పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని, అలాగే లాక్ డౌన్ అనంతరం రైల్వే శాఖ ప్యాసింజర్ రైలు పునరుద్ధరిస్తూ వాటికి ఎక్స్ప్రెస్ స్పెషల్ గా నామకరణం చేసి వాటి ఆధారంగా ఎక్స్ప్రెస్ చార్జీలు వసూలు చేయడం జరిగిందని, సాధారణ వ్యక్తుల రవాణా వాహనమైన రైల్వేలను ప్రజలను మరింత దగ్గరగా చేర్చడానికి ఎక్స్ప్రెస్ స్పెషల్ పేరిట వసూలు చేసిన చార్జీలను తగ్గిస్తూ గతంలో ప్యాసింజర్ రైళ్లలో వసూలు చేస్తున్న చార్జీలను అమలు చేయాలంటూ ప్రకటించడం జరిగిందన్నారు. తద్వారా రోజువారు కూలీలు పేదలపై పడుతున్న భారాన్ని తొలగించడం జరిగిందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా నరేంద్ర మోడీ ఆధ్వ ర్యంలోని కేంద్ర ప్రభు త్వం కృషి చేస్తోందన దానికి ఇదొక నిదర్శనం మాన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైల్వే స్టేషన్ కమిటీ మెంబర్ పసుపులేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేడియో ప్రోగ్రాంలో విద్యార్థులు పాడవచ్చు, వినవచ్చు

అగళి మేజర్ న్యూస్: మండలంలోని పీ బ్యాడి గెర, అగలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఆల్ ఇండియా రేడియో ఆకాశవాణి అనంతపురం వారిచే విద్యార్థులచే బాల గేయాలు ఉపన్యాసాలు, తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరదరాజులు ,యోగేశ్వర లు తెలిపారు. ముఖ్యంగా బాలవాణి అనే కార్యక్రమం పేరిట రికార్డింగ్ చేయడం జరిగిందని , తాము పాడిన పాటలను బాలవాణి అనే కార్యక్రమం పేరిట మార్చి 17 సాయంత్రం 5:30 నిమిషాలకు ప్రసారం చేయనున్నట్లు వారు తెలిపారు. న్యూస్ ఆన్ ఎయిర్ ప్రసార భారతి అన్న యాప్ ద్వారా తమ మొబైల్ ఫోన్లలో ఈ ప్రసారాన్ని వినవచ్చు, రికార్డింగ్ కూడా చేయవచ్చు అని వారు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు తమ స్వరాలు రేడియోలో ప్రసారం కావడం వల్ల తమకు ఎంతగానో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఆనందం వ్యక్తపరిచారు. అదేవిధంగా ఆల్ ఇండియా రేడియో ఆకాశవాణి అనంతపురం వారికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం వరదరాజులు, యోగేశ్వర్, ఉపాధ్యాయులు ఉమేష్, నాగేంద్రబాబు, జిలాన్, నాగార్జున,భరత్ కుమార్, శంకర్ నారాయణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నూతన మున్సిపల్ కమిషనర్గా ఎం. రామ్మోహన్రావు బాధ్యతలు

తాడిపత్రి మేజర్ న్యూస్ : పట్టణ మున్సిపల్ కమిషనర్ గా రామ్మోహన్ రావు బుధవారం పదవి బాధితులు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కమిషనర్ గుర్రం రవి ఆముదాల



వరుసకు బదిలీ కాగా, నరసరావుపేట కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం రామ్మోహన్ రావు బదిలీపై పట్టణానికి వచ్చారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయనకు మునిసిపల్ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

## నేడు వైసీపీ సమన్వయకర్త మక్బూల్ రాక

నల్లచెరువు, మేజర్ న్యూస్ :కదిరి వైసిపి సమన్వ యకర్త బిఎస్ మక్బుల్ అహ్మద్ మండలానికి రానున్నట్లు మండల వైసీపీ కన్వీనర్ పార్టీ హైదర వలి, జడ్పిటిసి అనితవిశ్వనాథ్ రెడ్డికి తెలిపారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతి నిధులు లతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# నేటి నుంచి పరిటాల జ్ఞాన ప్రచారం

**- పరిటాల శ్రీరామ్ గెలుపు కోసం నడుం బిగించిన సతీమణి**

**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరం పట్టణంలో బుధవారం నుంచి పరిటాల జ్ఞాన, బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పాల్గొంటున్నారు. వచ్చే ఎన్నికల్లో తన భర్త పరిటాల శ్రీరామ్ విజయం కోసం నడుం బిగించారు. ఇప్పటినుంచి 40 రోజులపాటు ఎన్నికలు జరిగే వరకు పరిటాల శ్రీరామ్ గెలుపు కోసం పరిటాల జ్ఞాన సన్నద్ధమయ్యారు. ఈమెతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా మహిళల సైతం తామున్నామంటూ ఈ ప్రచారంలో పాల్గొంటున్నారు. పట్టణంలో గల శివానగర్ లోనున్న శివాలయంలో మొదటిరోజు గురువారం ఉదయం 7 గంటలకు తెలుగు మహిళలతో కలిసి పరిటాల జ్ఞాన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పట్టణంలో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలుగు మహిళలు తెలియజేశారు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని తెలుగు మహిళలతో పరిటాల జ్ఞాన పేర్కొన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వాన్ని ధర్మవరం నియోజకవర్గంలో పరిటాల శ్రీరామ్ ను గెలిపించే విధంగా మహిళలందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్దామని పరిటాల జ్ఞాన కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు మహిళలందరికీ పార్టీ కండువాతో పాటు తెలుగుదేశంపార్టీ తో ఆకర్షణ కలిగిన టోపీలను పరిటాల జ్ఞాన తెలుగు మహిళలందరికీ అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు మహిళలు మాట్లాడుతూ రేపటి నుండి పరిటాలశ్రీరామ్ పరిటాల జ్ఞాన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నామని తెలుగు మహిళలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు బిబి, స్వర్ణలత మున్ని, తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి నుండి 13 కుటుంబాలు టిడిపిలో చేరిక



**రొద్దం, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండ లం నల్లూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులు వైసీపీ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారికి పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. పార్టీలో చేరిన వారు కర్రెన్న, తిమ్మంపల్లి నరసప్ప, గుర్రం నాగరాజు, గౌరమ్మ గారిరామాంజనేయులు, అంజినప్ప, గుర్రం సుబ్బరాయుడు, కొలిమి శంకరప్ప, బావగారి అంజనప్ప, సుబ్బరాయుడు, బైలాంజనేయులు రెడ్డిపల్లి గంగప్ప, బండారు గారి నాగప్ప, కోనాపురం అర్జున్ వైసిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు, మాజీ ఎంపీటీసీ చెన్న కేసులు, ఎమ్మార్పీఎస్ నాగరాజు కలరు.

## సోమశేఖర్ నివాసంలో తేనీటి విందు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణ పరిధిలోని రాజీవ్ కాలనీలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ రెడ్డి భర్త రెడ్డి ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా రాజీవ్ కాలనీలో స్థానిక వాల్మీకి నాయకులతో కలిసి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వైసిపి నాయకుడు సోమశేఖర్ నివాసంలో తేనీటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సరోజ నాగేనాయక్, ఉప సర్పంచ్ రాజారెడ్డి పంచాయతీ పాలకవర్గ సభ్యులు అతావుల్లా, రంగారెడ్డి, మేదర శంకర, రామకృష్ణ, గంపల రమణారెడ్డి, డ్రైవర్ నాగరాజు, పరిగి శంకర, గుంతపల్లి చంద్ర, ఓబుల కుమార్, నల్లబండ శివ, రాజీవ్ కాలనీ ప్రజలు, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవ అభివృద్ధి పరిణామ క్రమంలో సైన్స్‌దే కీలక పాత్ర

**- హెడ్మాస్టర్ శైలజ**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మానవ అభివృద్ధి పరిణామ క్రమంలో సైన్స్ దే కీలక పాత్ర అని హెడ్మాస్టర్ శైలజ, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవంను విద్యార్థుల నడుమ నిర్వహించారు. అనంతరం డాక్టర్ ఆదిశేషు, హెడ్మాస్టర్ శైలజ మాట్లాడుతూ నాటి రాతియుగం నుండి నేటి రాకెట్ యుగము వరకు జరిగిన మానవాభివృద్ధి పరిణామ క్రమంలో సైన్స్ కు ఎంతో ప్రాధాన్యత వచ్చిందన్నారు. మనదేశంలోనే ప్రయోగాలు చేసి విజ్ఞాన శాస్త్రంలో నోబెల్ పురస్కారం పొందిన ఏకైక వ్యక్తి సివి రామన్ అని తెలిపారు. సైన్సు మానవ వికాసానికి ఉపయోగపడాలి కాని మానవ వినాసానానికి కాదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ప్రసాద్ బాబు, నాగేంద్ర, పిఈటి నాగేంద్ర, జెవివి లోకేష్, విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీ నరసింహ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో : పట్టణంలోని కేశవ నగర్‌లో గల శ్రీ లక్ష్మీనరసింహ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు సైన్స్ దినోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ బత్తిని మహేశ్వర్ బాబు అడ్మిషన్స్ మంజువాని జాతీయ విజ్ఞాన దినోత్సవం గురించి ప్రసంగిస్తూ మన దేశానికి సివి రామన్ ఘనతను వారు తెలియజేశారు. సైన్స్ లేనిదే ఏ దేశం కూడా అభివృద్ధి కాదని తెలిపారు. ఈ సైన్స్ డే సందర్భంగా సంబంధిత పరికరాలు విద్యార్థులు సొంతంగా తయారు చేసుకుని పాఠశాలలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సైన్స్ లేనిదే అభివృద్ధి ఉండదు

**– కరస్పాండెంట్ చాంద్ భాషా**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : సైన్స్ లేనిదే ఎక్కడ కూడా ఏ దేశం కూడా అభివృద్ధి చెందదని కరెస్పాం డెంట్ చాంద్ భాష, డైరెక్టర్లు రంగ నాథ్, పోలా ప్రభాకర్, డాక్టర్ సుబ్బా రావు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాలను విద్యార్థుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రిన్సిపాల్ మణికుమార్ విద్యార్థులు తయారుచేసిన సోలార్ ఎనర్జీ వాక్యూమ్ క్లీనర్, ఫోటోగ్రఫీ, మినీ ప్రాజెక్టు, మొదలైన నమూనాలను తొలగించి విద్యార్థులను అభినం దించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అధ్యాపకులు అల్తాఫ్, మేరీ, జితేంద్ర, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ స్కూల్లో ఘనంగా నేషనల్ సైన్స్ డే

**-ముఖ్య అతిథిగా దర్గా పీఠాధిపతి కుమారుడు కెఎస్ఎస్‌బి నజర్ హుసేని హాజరు**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణం స్థానిక దర్గాపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నేషనల్ సైన్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కెఎస్ఎస్‌బి నజర్ హుస్సేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా నజర్ హుస్సేని విద్యార్థులు చేసిన ప్రయోగాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంటా దర్గా పాఠశాల విద్యార్థులు వచ్చి అన్ని ప్రయోగాలు చూశారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గోవింద రాజులు మరియు ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాత పింఛను హామీ ఇచ్చే పార్టీలకే ఉపాధ్యాయుల ఓట్లు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఉద్యోగ, ఉపాధ్యాయుల విషయంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య ఆక్షేపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు సైతం ప్రభుత్వంలో భాగమేనని గుర్తించి వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండు చేశారు. బుధవారం సాయంత్రం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో 'ఓట్ ఫర్ ఓపీఎస్ బుక్లెట్'లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ హామీలు ఇవ్వని పక్క రాష్ట్రాలు పాత పింఛన్ విధానం వైపు అడుగులు వేస్తుంటే హామీ ఇచ్చిన సీఎం జగన్ ఉద్యోగులను మోసగిస్తుండటం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు రమణయ్య సహాధ్యక్షురాలు సరళ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ జిల్లా కార్యదర్శి ప్రమీల సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్, వివిధ మండలాల నాయకులు వీరేశ్వరాచారి కొండప్ప, సంపత్ కుమార్, వెంకట నాయుడు ,పవన్ కుమార్ గంగాధర్ రాజ్, కుళ్లాయప్ప ,దస్తగిరి చంద్రమోహన్ రామాంజనేయులు చిత్తప్ప జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ఔట్సోర్సింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సు

**- ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆర్టీసీ డిపోలో అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు రియల్ జ్యూస్ యొక్క ప్రాధాన్యత పై అవగాహన సదస్సును డిపో మేనేజర్ సత్యనారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రియల్ జ్యూస్ యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ ఒక్కొక్కరికి ఒక లీటర్ బాటిల్ వారు అందజేశారు. వీటిని భద్రత, బాధ్యత ఫౌండేషన్ విజయవాడ వారు విరాళంగా అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ ఏ ఎం ఎస్ ట్రాఫిక్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## 2న బహిరంగ వేలంకు టెండర్లకు అర్జీలు స్వీకరణ

మడకశిర మేజర్ న్యూస్ : ఆర్థిక వనరుల సమీకరణలో భాగంగా 2024-25 సంవత్సరానికి సంబంధించి నగర పంచాయతీ పరిధిలో గల మడకశిర పట్టణంలోని దినసరి, వారపు సంతల నుండి సుంకం వసూలు చేసుకొనే నిమిత్తం బహిరంగ వేలంను నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కమిషనర్ రంగస్వామి తెలిపారు. అదేవిధంగా బస్టాండ్ కాళీ ప్రదేశము అకంపల్లి చెరువు వద్ద వుంటున్న చింతపల సహాయం వేలాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నా రు. బహిరంగ వేలంలో పాల్గొనదలిచిన గుత్తేదా రులు మార్చి రెండో తేదీన ఉదయం 11 గంటల సమయంలో నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ రంగస్వామిని లేదా సంబందిత రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను సంప్రదించి డిపాజిట్ నగదును చెల్లించి, వేలంకు సంబంధించి అనుమానాలను అడిగి తెలుసుకుని నివృతం చేసుకొని బహిరంగ వేలంలో పాల్గోనాలని సూచించారు.

## మారెమ్మ ఆలయనిర్మాణానికి విరాళం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని వీరఓబునపల్లి గ్రామంలో నూతనంగా శ్రీ మారెమ్మ ఆలయం నిర్మాణం జరుగుతోంది. బుధవా రం ఆలయ నిర్మాణానికి శ్రీ సత్య సాయి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు హసనాపురం చంటి రూ.5 వేలు ఆలయ కమిటీ విరాళం అందించారు. కార్యక్రమంలో ఎస్సీ మూర్త జిల్లా అధ్యక్షులు నరేష్, సురేష్ ,గోపి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వేరుశనగ పంటకోత ప్రయోగం



నంబులకుంటపూల కుంట, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని మరికొమ్మదిన్నె గ్రామం లో బుధవారం ఏవో లోకేశ్వర్ రెడ్డి వేరు శనగ పంట కోత ప్రయోగం నిర్వహిం చారు. ఇందులో భాగం గా రైతు గంగిరెడ్డి పొలం లోని సర్వేనం బరు 34, పుల్లయ్య సర్వే -747-3 లలో 5ఐ5 చదరపు అడుగులలోపంట కోత ప్రయోగం సంబంధిం చి దిగుబడి 15 కేజీలు, 15.4 కేజీలు (అనగా ఎకరాకు సరా సరి దిగుబడి 1680 కేజీలు వచ్చినదని వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి కే సిబ్బంది ప్రత్యుష, సున్నుభాష, రైతులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య సంఘం వైస్ చైర్మన్‌గా కరే రవిశంకర్



నల్లచెరువు, మేజర్ న్యూస్ :శ్రీ సత్యసాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం పొలిటికల్ వైస్ చైర్మన్ గా మండల కేంద్రానికి చెందిన కరే రవిశంకర్ ఎంపికయ్యారు. ఆయ న ఎంపికపై మం డలంలోని ఆర్యవై శ్యులు హర్షం వ్యక్తం చేశారు. వాసవి మాత ఆశీస్సులతో ఆయన ఆర్య వైశ్యుల సంఘానికి మరింత లబ్ధి చేకూర్చే విధంగా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకుం టున్నట్లు తెలిపారు. కరే రవి శంకర్ మాట్లా డుతూ తనను ఎంపిక చేసిన ఆర్యవైశ్యుల జిల్లా అధ్యక్షులకు సభ్యులకు ధన్యవా దాలు తెలియజేశారు. అలాగే పేరకం సుకుమార్, రేఖలక్ష్మి లు నూతనంగా ఎన్నికైన వైస్ చైర్మన్ కారే రవిశంకర్ కు అభి నందనలు తెలియ జేశారు.

## రెడ్డిపల్లి పాఠశాలలో సైన్స్ డే..

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని రెడ్డిపల్లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధ వారం సైన్స్ దినోత్సవం ఘనంగా జరుపు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు మేధస్సు నుపయో గించి తయారు చేసిన విజ్ఞాన శాస్త్ర నమూ నాలు, చిత్రాలను ప్రదర్శించి పిల్లలకు చూపిస్తూ వివరిం చారు. సమావేశంలో సర్ సివి రామన్ గురిం చి అతను కాంతి మీద చేసిన ప్రయోగాలకు నోబెల్ బహుమతి వచ్చినట్లు తెలియ జేశారు. మీరుకూడా బావితరాల్లో శాస్త్రా వేత్తలు గా ఎదగాలని సూచించారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మన్న ఉపాధ్యా యులు లక్ష్మీనారాయణ, అయూబ్ బాషా, బాలాజీనా యక్, శ్రీనివాసులు, ఫిరోజ్ బాషా, చంద్ర శేఖర్ నాయక్, సుధా కర్, ప్రతాప్, పోతుల య్య, వివిఎన్ దేవీ, మారుతి, రవీనాయక్, శివలక్ష్మీదేవి పాల్గొన్నారు.



# చంద్రబాబు ముద్దు.. ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ వద్దు

**– జడ్పిటిసి ఉమేష్, నియోజకవర్గ మండల కన్వీనర్లు డిమాండ్**



**మడకశిర మేజర్ న్యూస్ :** గడిచిన ఐదు సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా పాలక, ప్రతిపక్ష నేతలతో జతకట్టిన స్వపక్ష నేత తనయుడు డాక్టర్ సునీల్ కు అభ్యర్థిగా పార్టీ ప్రకటించడాన్ని తాము తీవ్రంగా ప్రతి గటిస్తున్నామని మాజీ ఎమ్మెల్సీ గుండుమల వర్గం తెలుగు తమ్ముళ్ళు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉంటున్న పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పార్టీ అధిష్టానం డాక్టర్ సునీల్ కు అభ్యర్థిత్వన్ని కట్టిపెట్టడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు.పార్టీ అధినేత నారా చంద్రబాబు ముద్దు అభ్యర్థి సునీల్ కుమార్ వద్దు అంటూ నినాదాలు చేశారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఓటమిపాలైన అప్పటి అభ్యర్థి ఈరన్న నేటి వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారని వారుఆరోపించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో అధికార వైకాపా పార్టీ శ్రేణుల అరాచకాలు పెట్రేగి పార్టీ శ్రేణులపై కేసులు నమోదవుతున్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న నోరు మెదపక పోవడం పార్టీతో కూడా సంబంధాలు అంటీ అంట నట్టుగా ఉంటూ రావడం అందరికి తెలిసిందే అన్నారు.అయితే 2019 ఎన్నికల అనంతరం పార్టీ ఓటమి చెందిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నియోజక వర్గంలో పెద్దదిక్కుగా వుంటూ ఎప్పటికీ అప్పుడు వైకాపా అరచకాలను ఎండగడుతూ పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచి పార్టీని బలోపేతం చేసుకుంటూ, పార్టీ అనుబంధ సంఘాలను ఏర్పాటు చేసి,పార్టీ అధిష్టానం ఆదేశించిన పార్టీ కార్యక్రమాలను లక్ష్య దిశలు పరుగులెట్టించి రాష్ట్రస్థాయిలో ప్రశంసలు అందుకు నేలా చేశారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పార్టీలోను, పార్టీ క్యాడర్‌లోను బలమైన తిరుగులేని నాయకుడిగా ఖ్యాతి గడించిన గుండుమల తిప్పేస్వామితో అభ్యర్తిత్వం విషయంలో అధిష్టానం సమీక్షించకుండా, పార్టీ క్యాడర్‌తో అభిప్రాయ సేకరణ లేకుండా పార్టీ అధినేత సర్వే మాటును ఏమాత్రం క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ బలం లేని మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు డాక్టర్ సునీల్ కుమార్‌కు అత్యర్తిత్వం కట్టబెట్టడాన్ని తప్పుపడుతున్నామన్నారు. ఇప్పటికే సునిల్ అభ్యర్తిత్వాన్ని నిరశిస్తు నియోజకవర్గంగా పార్టీలో వివిధ విభాగాల్లో పార్టీ పదవుల్లో ఉంటున్న శ్రేణులు ఇప్పటికే రాజీనామా చేశారని వారి సందర్భంగా గుర్తు చేశారు. సునీల్ అభ్యర్థిత్వం విషయంలో పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. సునీల్ అభ్యర్థిత్వంలో మార్పుని పక్షంలో నియోజకవర్గంలో పార్టీ విజయవకా శాలను చేజేతుల కోల్పోవల్సిన పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో అగలి మండలం జడ్పిటిసి ఉమేష్, పట్టణ అధ్యక్షుడు మనోహర్, గ్రామీణ కన్వీనర్ లక్ష్మీనారాయణ, గుడిబండ మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, రొళ్ల మండల కన్వీనర్ దాసిరెడ్డి, అమరాపురం మండల కన్వీనర్ గణేష్, అగలి మండల కన్వీనర్ కుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ డే.. విద్యార్థుల మేధస్సుకు పదును



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా సైన్స్ దేను పురస్క రించుకొని, శ్రీ విజ్ఞాన్, విజ్ఞాన్, రెయిన్బో, పాఠశాలలలో బుధవారం ఆయా పాఠశా లల విద్యార్థినీ, విద్యా ర్థులు ఉపాధ్యాయ బృంద సహకారంతో, సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పా టు చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు వారి మేధస్సు కను గుణంగా వివిధ నమూ నాలను తయారు చేశారు. విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టు లను ఎంఈఓ రమణ విద్యార్థులతో కలిసి వారు తయారుచేసిన ప్రాజెక్టు గురించి క్షుణ్ణం గా అడిగి తెలుసుకుని వారిని అభినందిం చారు. సైన్స్ డే ద్వారా విద్యార్థుల మేధస్సుకు పదును పెరుగుతుం దని తద్వారా భవిష్య త్తులో వారు సైన్స్ ద్వారా ఉపయోగాలు గురించి తెలుసుకుంటారని పేర్కొన్నారు. విజ్ఞాన్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని సుహాన నీటి కాలు ష్యంపై ప్రాజెక్టును తయారు చేశారు. మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల సిబ్బంది యాజమాన్యం ఆ విద్యార్థినిని, అభినందించారు. అదేవిధంగా రెయిన్బో పాఠశాలలో సైన్స్ డే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో పలు రకాల ప్రాజెక్టులను తయారు చేయించా రు. వాటిని కూడా మం డల విద్యాధికారి పర్య వేక్షించారు. ఈ కార్య క్రమంలో విజ్ఞాన్ పాఠశాల కరస్పాం డెంట్ ఫక్రుద్దీన్, శ్రీ విజ్ఞాన్ పాఠశాల, కరస్పాండెంట్ మస్తాన్, రెయిన్బో పాఠశాల కరస్పాండెంట్ జయ సింహారెడ్డి, ఆయా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఉన్నారు.

## అనారోగ్యంతో వీఆర్వో మృతి..

**– మాజీ మంత్రి పల్లె నివాళులు**

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలం లోని తంగేడుకుంట గ్రామా నికి చెందిన వీఆర్వో శివప్ప(49) బుధ వారం మృతి చెందా డు. గతంలో స్థానిక తంగేడు కుంట వీఆర్ ఏ గా పనిచేస్తూ పదో న్నతి పై డబురు వారి పల్లి వీఆర్వో గా విధులు నిర్వహిస్తు న్నాడు. అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సంబంధిత రెవెన్యూ అధికారులు, ఆర్ఐ నాగేంద్ర, సిఎస్ డిటి, వీఆర్వోలు, వీఆర్ ఏలు, సర్వేయర్లు, తమ ప్రగాఢ సాను భూతి తెలిపారు. వీఆ ర్వో మృతి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గ్రామానికి వెళ్లి మృతుడి భౌతిక కాయానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనం తరం మృతుని కుటుంబాన్ని పరామ ర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట మండల కన్వీనర్, జయచంద్ర, స్థానిక నాయకులు, డ్రిప్పు నాగరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.



## 50 కుటుంబాలు వైసీపీలోకి చేరిక

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని ధనియానిచెరువు నందు 50 కుటుంబాలు వైసీపీలో చేరి నట్లు వైసిపి నాయ కులు తెలిపారు.మండల పరిధిలోని ధనియాని చెరువు పంచాయతీ ఢీకొత్తపల్లి నందు శిల్పారెడ్డి ఏర్పాటుచేసిన విందు నందు పాల్గొన్న ఎమ్మె ల్యే అభ్యర్థి మక్బుల్ భాష, సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాస్ రెడ్డి, వైయస్సార్సిపి నాయ కుడు వజ్ర భాస్కర్ రెడ్డి పాల్గొని శిల్ప రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిని వీడి వైఎస్ఆర్సిపిలోకి చేరడంతో వైఎస్ఆర్సిపి నాయకులు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చిచారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకా లకు ఆకర్షితులై పార్టీ లో చేరిన ప్రతి కార్య కర్తకు ఎల్లవేళలా అండ గా ఉంటానని కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ పేర్కొ న్నారు. జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీ లో చేరే వారి సంఖ్య రోజురోజుకూ పెరు గుతోంది అని జగన న్నను రెండోసారి ముఖ్యమంత్రిని చేయ డమే ప్రతి కార్యకర్త ఆశయం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు నిరంతరం అందు బాటులో ఉంటా నన్నారు. ప్రతి కార్య కర్తను నా కుటుంబ సభ్యుడిగా భావిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటూ అండగా భరోసా కల్పించారు. పార్టీలోకి చేరిన వారిలో సుధాకర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, చంద్రాయుడు, రమణ, కొండయ్య, రంగనాయకులు, ఎం ఆదప్ప, అంజి, నరసింహులు, బాలు, రామ్మోహన్, శివయ్య, కే శ్రీరాములు, జయమ్మ, రత్నమ్మ, నాగలక్ష్మిమ్మ, శేఖరమ్మ, శివమ్మ, నాగమ్మ, రేణుక, లక్ష్మీ నరసమ్మ, ఆంజనమ్మ, తదితర ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకు లు బావాజీ, బుజ్జులు, ప్రతాప్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, అల్లా బాక్స్, కృష్ణారెడ్డి, సలీం భాష రంగారెడ్డి, బాలు, విశ్వనాథ రెడ్డి, మహమ్మద్ అనీఫ్, రెడ్డప్ప రెడ్డి, సుధాకర్ రెడ్డి, తదితర నాయకులు కార్యక ర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కేజీబీవీ కళాశాల నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



తలుపుల, మేజర్ న్యూస్ : మండల కేంద్రం లో కేజీబీవీ జూనియర్ కళాశాల ఆవరణంలో రూ.102 లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతుల భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్ధారెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలోనే ఎక్కడ కూడా ప్రభుత్వ పాఠ శాలలో లేనటువంటి సౌకర్యాలను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పేద విద్యార్థులకు కల్పిం చారన్నారు. మును పెన్నడూ లేనివిధంగా విద్యా విధానాల్లో మార్పులు తీసుకు వచ్చి ప్రతి పేద విద్యా ర్థి ఉన్నత విద్యను అభ్యసించే విధంగా చర్యలు చేపట్టార న్నారు. కార్పొరేట్ స్థాయి కళాశాలలో కూడా లేనటువంటి సౌకర్యాలను మన ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేయడం జరుగుతున్న దన్నారు. అత్యాధునికమైన తరగతి గదులు, ల్యాబ్లు, మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకువచ్చి విద్యార్థులకు నాణ్యవం తమైన విద్యను అందిస్తున్నారన్నారు. బాలికలు ఎందులోనూ తక్కువ కాదు అన్నట్టుగా ఉత్తమ ప్రతిమ ను ప్రదర్శించాలని సూచిం చారు. కాబట్టి ప్రతి విద్యార్థి తప్పనిస రిగా శ్రద్ధతో విద్యాభ్యా సం చేసి ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలన్నారు. పేదలం దరికీ ఆధునిక విద్యను అందుబాటులోకి తీసుకువచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డికి విద్యార్థులందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు విద్యార్థినిలు, వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారంలో అధికార పార్టీ విఫలం

**– నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే, మేయర్, అధికారులు**

**– టీడీపీ రాష్ట్ర నాయకుడు జిరాయతి గౌస్‌మొహిద్దీన్**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో వేసవి కాలం రాక ముందే తాగునీటి సమస్య తీవ్ర తరమవుతోందని గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు, టీడీపీ నాయకుడు జిరాయతి గౌస్ మోద్దీన్ అన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం నగరంలోని తన కార్యాలయంలో గౌస్ మొద్దిన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతపురం అర్బన్లో తాగునీటి ఎద్దడి అధికమైం దన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మేయర్, ఇతర అధికారు లు తాగునీటి సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. తాగునీటి సమస్య నివారణకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. గతంలో టీడీపీ హయాంలో అనంతపురం అర్బన్ పరిధిలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ప్రజలు పడుతున్న తాగునీటి కష్టాలను తీర్చామన్నారు. తాగునీటి సమస్యపై సొంత పార్టీ కార్పొరేటర్లే కార్యాలయం ఎదుట నిరసనను వ్యక్తం చేస్తున్నారని వారి నిర్లక్ష్య వైఖరికి అదే నిదర్శనం అని ఆయన మండిపడ్డారు. నగరపాలక సంస్థ పరిధిలో అత్యధిక సీట్లను సాధించామని గొప్పలు చెప్పుకుంటున్న అధికార పార్టీ నాయకులు సొంత పార్టీ కార్పొరేటర్ల సమస్యలను కూడా తీర్చలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నారని మండిపడ్డారు. ఆ పార్టీ కార్పొరేటర్లే తమ సమస్యను తీర్చండి మహాప్రభో అంటూ ప్రజలతో కలిసి కార్యాలయం గేటు ముందు బైఠాయించి నిరసన తెలియజేయడం గతంలో ఏ ప్రభుత్వంలో కూడా జరగలేదని ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి ఇదే నిదర్శనం అంటూ ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా అధికార పార్టీకి చెందిన సర్పంచులు ప్రజాప్రతినిధులు తమ గోడు వినండి బాబు అంటూ ఇప్పటికే కార్యాలయాల చుట్టూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న సంఘటనలు రోజు ఆయా పత్రికల ద్వారా సోషల్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున కనిపిస్తున్నాయన్నారు. ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి నుంచి బయటపడాలంటే తెలుగుదేశం పార్టీకి ప్రజల మద్దతు అవసరమని ఆయన తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, మేయర్, కార్పొరేషన్ అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టీడీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ సమక్షంలో పార్టీలో చేరిక

**– 24 వార్డులో ప్రచారం చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్**

**– ఘన స్వాగతం కలిగిన యువ నాయకులు సమీర్ ఖాన్**

కదిరి, మేజర్ న్యూస్ :త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల లో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించాలని కోరుతూ కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి. ఎస్ మక్బుల్ అహ్మద్ ప్రచార కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. బుధవారం కదిరి పట్టణంలోని 24వ వార్డులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సమీర్ ఖాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ ప్రచారానికి రాగా పెద్ద ఎత్తున శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ప్ర చార కార్యక్ర మంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, సాధత్ అలీ ఖాన్, మాజీ రాష్ట్ర కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, నాయకులు పరికి సాధిక్, కో ఆప్షన్ సభ్యులు బాబ్జాన్ , నజీర్ ఖాన్, ఫిరోజ్ ఖాన్ ప్రచారంలో పాల్గొన్నారు . ఈ ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ వార్డులోని ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. అలాగే ఎమ్మెల్యేగా తనను, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. దేశంలో ఏ ప్రభుత్వం అమలు చేయాలని విధంగా సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని తెలి పారు. రానున్న ఎన్నికలు అభివృద్ధి సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా వైస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని.. ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో కటిక ఇబ్రహీం తోపాటు వారి సోదరులు, 50 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూ ల్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాగా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న బిఎస్ మక్బుల్ అహ్మద్ కు మద్దతుగా ముస్లిం మైనార్టీ మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# మూడు కిలోల వెండి నగదు సీజ్..

విడపనకల్లు, మేజర్ న్యూస్ : రాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ నందు పోలీసులు తనిఖీ చేస్తుండగా ఎలాంటి పత్రాలు లేకుండా తీసుకెళుతున్న మూడు కిలోల వెండి నగదు సీజ్ స్వాధీనం చేసుకున్నారు. బళ్లారి నుండి అనంతపురంకు కర్ణాటక బస్సులో ఎలాంటి బిల్లులు లేకుండా మూడు కిలోల వెండి ఆభరణములు , నగదు రూ.98,500లు తీసుకు వెళుతున్న తమిళనాడు రాష్ట్రం సేలం ప్రాంతమునకు చెందిన శంకర్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని సీజ్ చేసిన వస్తువులను జివెస్టి అధికారులకు అప్పగించడం జరిగింది. ఉరవకోండ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై కాజా హుస్సేన్, చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 6301107116




# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో లోక్ అదాలత్‌పై అవగాహన

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో బుధవారం లోక్ అదాలత్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జ్ శ్రీనివాస రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్ అదాలత్ యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ ఎంతగానో తోడ్పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం ఓ సునీత పాల్గొన్నారు.

# ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఉప ప్రధాన అర్చకులకు సన్మానం

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఉప ప్రధాన అర్చకులు కుమార్ రాజా ఆచార్యులకు ఇండియన్ ఇనిస్టి ట్యూవ్ ఆఫ్ ఓరియం టల్ హెరిటేజ్ యూ నివర్సిటీ 45వ ఇంట ర్నేషనల్ సెమినార్ వారు ఉప ప్రధాన అర్చకులు తమ ధర్మ ప్రచారంలో విశేష కృషి చేసినందుకు గౌరవ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా బుధవారం తనకల్లు మండలం పెద్ద కడుపల వారి పల్లికి చెందిన యువ పారాశ్రామికవేత్త కడపల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టరేట్ కుమార రాజా ఆచార్యులకు శ్రీ ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఘనంగా సన్మానించారు. అవా ర్డు గ్రహీతకు పూలమాల పూలమాలలు వేసి దృశ్యాలతో ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా యువ పారిశ్రామికవేత్త కడపల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అవార్డు గ్రహీత డాక్టర్ కుమార్ రాజా భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అవలం బించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు గుమ్మల ధర్మారెడ్డి, ఆమడగూరు మండల డీలర్ల సంఘం అధ్య క్షులు కొండారెడ్డి, మాధవరెడ్డి, శంకర్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు, బత్తాదులు, తదితరులు పాల్గొన్నారు.



# యోగా టీచర్లకు న్యాయం చేయాలి

**– ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎనిమిది నెలలుగా పాఠశాలలో పనిచేస్తున్న యోగ టీచర్లకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేసున్న బుద్ధ యోగ హెల్త్ ఫౌండేషన్ సంస్థ పై చర్యలు తీసుకొని, సంబంధిత యోగ టీచర్లకు న్యాయం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ జరిగిన సమావేశంలో సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఆయుష్ డిపార్ట్ మెంట్ ద్వారా అనుమతి తీసుకొని 2022 సంవత్సరంలో సయ్యద్ వలి బుద్ధ యోగా హెల్త్ ఫౌండేషన్ ను స్థాపించారనీ,యోగా వాలంటీర్లు కావాలని ఇచ్చిన ప్రకటన ద్వారా చాలా మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వారికి దాదాపు 2 నెలలు యోగా శిక్షణ ఇచ్చి పరీక్ష లో నెగ్గిన వారికి యోగా సర్టిఫికేట్ ఇచ్చి విద్యా కమీషనర్ ద్వారా ఉచితపౌరుగు సేవలపై జీఓ తెచ్చి ఎంఈఓడి, డిఈఓల ద్వారా ప్రొసీడింగ్ ఆర్డర్స్ జారీ చేయించి యోగా సర్టిఫికెట్ పొందిన వారికి యోగా ఇన్స్ట్రక్టర్ , యోగా అసిస్టెంట్స్ గా ప్రభుత్వ పాఠశాలలో నియమించారన్నారు . వీరికి మొదట రూ.34 వేల జీతం అని అశ చూపి, తర్వాత 25 వేలు ఇస్తామని చెప్పి,విడతల వారిగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1700 మందికి పైగా పాఠశాలల్లో నియమించారన్నారు.5-6 నెలలు 17000 రూాలు చొప్పున వారి ఖాతాల్లో జీతం జమ చేసి, మిగిలినది పిఎఫ్ అనీ నమ్మించారని పిఎఫ్ ఖాతాలు ఎవరికీ ఇవ్వకుండా,6 నెలల తర్వాత నుండి జీతాలు ఇవ్వకుండా, ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని, ప్రశ్నిస్తే తొలగిస్తామని యోగ టీచర్లను బుద్ధ యోగ హెల్త్ ఫౌండేషన్ బెదిరింపులకు పాల్పడుతున్నారని, తక్షణమే ఆ సంస్థ పై చర్యలు తీసుకొని యోగా టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి మోహన్ కృష్ణ, అధ్యక్షులు శ్రీనివాసులు, నగర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ,సోషల్ మీడియా కార్యదర్శి స్వామి పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా విజ్ఞానశాస్త్ర ప్రదర్శన



కదిరి, మేజర్ న్యూస్ :పట్టణంలోని నారా యణ పాఠశాల లో బుధవారం సర్ సివి రామన్ సైన్స్ ఫెయిర్ ఎఫెక్ట్ రోజు సంద ర్భంగా విజ్ఞాన శాస్త్రీ య ప్రదర్శన కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో విద్యార్థినీ విద్యార్థులు తమ స్వతహాగా తయారు చేసిన విజ్ఞాన పరిక రాలను సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా నారాయ ణ పాఠశాల ఏజీఎం రమేష్ బాబు, ఆర్ ఐ సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసిన విచ్చేసి విద్యార్థిని విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నారా యణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సర్ఫరాజ్ ఖాన్ మాట్లా డుతూ సర్ సివి రామన్ ఎఫెక్టను విద్యార్థిని విద్యార్థుల కు ప్రత్యేక పరికరాల తోనూ శాస్త్రీయ బోధన లోను ప్రత్యేక తను పరిశీలించి వారికి అనువైన వాతావరణం వంటి అంశాల్లో శిక్షణ ఇస్తున్నామంటూ పేర్కొన్నారు. చంద్ర యాన్ 3, వాల్కనో, డ్రిప్ఇరిగేషన్, కొత్త వ్యవసాయ పరికరాల తయారు విధానం, నూతన వంగడాల దిగుబడిల న్యూ అగ్రికల్చర్ కల్టివేషన్ లాంటి భవిష్యత్తు ప్రణాళిక పద్ధతులను విద్యార్థినీ విద్యా ర్థులకు బోధనలలో ప్రత్యేకమైన బోధన నను ఇస్తూ వారి భవిష్యత్తు ప్రణాళిక పద్ధతులను ఉపయో గించి శిక్షణ ఇస్తు న్నామని తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు తయారు చేసిన పరికరాలను పరిశీలించి ఉత్తమ చిత్రాలు సైతం ఎంపిక చేసి వారికి బహుమతులను ప్రధానం చేసి ప్రశంసా పత్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో నారా యణ పాఠశాల అకడమిక్ డీన్ జి విష్ణువర్ధన్ రెడ్డి ,ఏవో జక్రియ, ప్రోగ్రాం ఇంచార్జ్ రెడ్డి హరిత, వైస్ ప్రిన్సిపల్, నియామత్ ఈ కిడ్స్, హరిత ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగుల రేషనలైజేషన్ ప్రక్రియను ఆపండి

**– సచివాలయ ఉద్యోగుల సంఘం డిమాండ్**

లేపాక్షి మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది రేషనలైజేషన్ బదిలీ ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని లేపాక్షి మండలంలోని సచివాలయ ఉద్యోగులు ఎంపిడివో వాసుదేవ గుప్తా కి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది నీ రేషనలైజేషన్ ప్రక్రియ ద్వారా సర్దుబాటు బదిలీలతో సచివాలయ ఉద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సచివాలయ ఉద్యోగుల పిల్లలకు పరీక్షా కాలం, కొంతమంది మెటర్నిటీ లీవ్, చైల్డ్ కేర్ లీవ్ ఇతర అనారోగ్య సెలవులో ఉన్నారు. ఈ సమయంలో రేషనలైజేషన్ ప్రక్రియ ద్వారా సచివాలయ ఉద్యోగులను సర్దుబాటు బదిలీ చేస్తే సచివాలయం ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది అని ఆందోళన చెందుతున్నాం అన్నారు.ఈ రేషనలైజేషన్ లో భాగంగా బదిలీ అయినవారు జనరల్ ట్రాన్స్ఫర్లను నష్టపోయే ప్రమాదం ఉంది .తద్వారా మంచి మార్కులు మంచి ర్యాంకు, సీనియారిటీ సర్వీసు తెచ్చుకున్నా ఈ రేషనలైజేషన్ ప్రక్రియ ద్వారా బదిలీ జరిగితే జనరల్ ట్రాన్స్ఫర్స్ లో అవకాశం ఇష్టమున్న చోటుకు బదిలీ అనర్హత అయ్యే ప్రమాదం ఉన్నది. ప్రస్తుతం సచివాల సిబ్బందికి అందిస్తున్న చాలీచాలని జీతాలతో సుదూర ప్రాంతాలకు బదిలీ చేస్తే కుటుంబ ,ఆర్థిక ఆరోగ్య ,పిల్లల విద్య పరమైన అన్ని రకాలుగా నష్టపోతున్నాము. దయచేసి ఈ రేషనలైజేషన్ ప్రక్రియను ఆపి సాధారణ ఎన్నికల తరువాత జరిగే జనరల్ ట్రాన్స్ఫర్స్ లలో సచివాల సిబ్బందిని సర్దుబాటు చేసి అందరికీ అవకాశం కల్పించే విధంగా న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగుల సంఘం సభ్యులు రవికుమార్, జ్యోతి, రవి కిషోర్, శ్రీనివాసులు, వెంకట్ రెడ్డి, కవిత,గాయత్రి, ఉష వివిధ సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని కోర్టు రోడ్డులో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలను ఏజీఎం సుబ్బారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సైన్స్ డే ప్రాముఖ్యతను, ఎలా వచ్చిందని అంశాలపై విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సైన్సు ప్రాజెక్టులను తిలకించి వచ్చిన ఆహుతలను ఆకట్టుకున్న వాటికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబసుం,కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఏవో గోపాల్ డీన్లు సిరాజుద్దీన్ ,అప్పలనాయుడు, మహేష్ సైన్స్ అధ్యాపక బృందం , ప్రైమరీ ఇంచార్జ్ లు నీరజ, భారతి పాల్గొన్నారు.



# కస్తూర్బా పాఠశాలలో సైన్స్ దినోత్సవం



గార్లదిన్నె మేజర్ న్యూస్ : సైన్స్ దినోత్సవాన్ని బుధవారం మండలంలోని పలు పాఠశాలలు అట్టహాసంగా నిర్వహించారు. విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిబా పాఠశాల నందు ఘనంగా సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. సైన్స్ డే దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.అనంతరం కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ నాగసత్య మాట్లాడుతూ... బోధనోపకరణాలతో బోధిస్తే విద్యార్థులు సబ్జెక్టును సులభంగా అర్థం చేసుకుంటారన్నారు సీవీ రామన్ పరిశోధన ఫలితాన్ని ధ్రువీకరించిన రోజునే జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆమె తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు టెక్నాలజీననుసరించి మొబైల్ ఫోన్ల ద్వారా చాలామంది చెడిపోతున్నారని, అపరిచితులతో ఆన్లైన్ లో సమయాన్ని గడుపుతున్నారని దీనిపై తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించి వాటి జోలికి పోకుండా చూడాలని పలు సూచనలు అందించారు. మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి మంచి పాఠ్యపుస్తకాలను చదవాలని విద్యార్థులకు పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీటీనందిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా మండెం రవికుమార్ రెడ్డి



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : నల్లచెరువు మండ లానికి చెందిన మండెం రవి కుమార్ రెడ్డిని కదిరి నియోజక వర్గ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎస్ మ క్బూల్ చొరవతో సిఎం జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్సీపీ సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి గా నియమించారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ ను బుధవారం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకం గా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎక్స్ సర్పంచ్ రమణ రెడ్డి , ఒరువాయి నరసిం హారెడ్డి ,ఆనంద్ రెడ్డి,వెంకట రెడ్డి, వెంకట శివ రెడ్డి, హరినాథ్ రెడ్డి,రత్న శేఖర్ రెడ్డి, నరేష్,కళ్యాణ్ పాల్గొన్నారు.

# దళిత యువకుడిపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: శిం గనమల మండలం లోలూరు గ్రామంకు చెందిన దళిత యువకుడు సంజప్పపై అదే గ్రామానికి చెందిన బోయ కులానికి చెందిన ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా దాడి చేసి కులం పేరుతో దూషించారని, వెంటనే వారిపై ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని జై భీమ్ రావు భారత్ పార్టీ రాప్తాడు నియోజకవర్గ ఇన్చార్జ్ కే నరేష్ డిమాండ్ చేశారు. అనంతపురం సరోజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంజప్పను కే నరేష్ బుధవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నరేష్ మాట్లాడుతూ దళిత యువకుడు సంజప్ప తమ ఎదుట బ్రిడ్జి పైన మా కన్నా ఎక్కువ ఎత్తులో కూర్చోవడంపై ఓర్వలేని ఆ గ్రామానికి చెందిన ముగ్గురు వాల్మీకి వ్యక్తులు సంజప్పను తీవ్రంగా దాడి చేసి గాయపరిచారని కులం పేరుతో దూషించారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సింగనమల సీఐ, ఎస్ఐలను కె నరేష్ కోరాడు.

# పుట్టపర్తిలో నూతన చెత్త సేకరణ ఆటోలను ప్రారంభం

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం వద్ద నూతన చెత్త సేకరణ ఆటోలను మున్సిపల్ కమిషనర్ అంజయ్య ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. బుధవారం ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, కౌన్సిలర్లు సాయి గీత, చెరువు భాస్కర్ రెడ్డి, తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో నూతన చెత్త సేకరణ ఆటోలను ప్రారంభించామని, ప్రజలు వీటిని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రజలు తమ తమ ఇళ్ల వద్ద గతంలో ఇచ్చిన చెత్తబుట్టలో చెత్తను వేసి ఈ నూతనంగా ప్రారంభించిన ఆటోలలో వేసి మున్సిపాలిటీకి, కార్మికులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమానికి నరేంద్ర మోడీ పెద్దపీట

## – మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్ పిఎస్సి బోర్డు మెంబర్ తలుపుల గంగాధర్



**మడకశిర మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీపెద్దపీట వేశారని మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్ పిఎస్సి బోర్డు సభ్యులు తలుపుల గంగాధర్, కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. పట్టణం లోని పెనుకొండ రోడ్డులో వుంటున్న సుకన్య ఆసుపత్రి ఆవరణం లో కిసాన్ సమ్మాన్ నిది పథకం ద్వారా ప్రదాని రైతుల ఖాథాలో జమా చేయనున్న కార్యక్రమాన్ని ప్రచార మాధ్యం ద్వారా ప్రజల సందర్శనం నిమిత్తం వీక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తు మహారాష్ట్రలోని యావత్నాలు జిల్లా నుంచి 10 కోట్ల మందికి 21 వేల కోట్లను రైతుల అకౌంట్లో 16 వ విడత ప్రదాని కిసాన్ సమ్మాన్ నిది ని జమ చేసిన సందర్భంగా తోలుత ధన్యవాదాలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మోదీ సంక్షేమం,అభివృద్ధి పలాలను రైతుల సమక్షంలో వివరించారు. కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ కె ఆర్ వి గుప్తా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 21 వేల కోట్లను రైతుల అకౌంట్లో మోడీ బటన్ నొక్కి జమ చేసారన్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని 40222 మంది రైతులకు 8 04 44 000 రూపాయలు విడుదల చేయగా ఇందులో మడకశిర మండలం లో 11628 రైతులకు రోళ్ల లో6147 రైతులకు గుడిబండ లో8839 రైతులకు ఆగలి లో4769 మంది రైతులకు అమరాపురం లో 8839 రైతులకు నిధులు జమ చేసారని తెలిపారు.అలాగే దేశవ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీలో కూడా ఇదివరకు లబ్ధి చేకూరని లబ్ధిదారులకు వికసిత్ భారత్ కార్యక్రమంలో ప్రజల వద్దకే అధికారులను పంపి లబ్ది దారులను గుర్తించడం జరిగిందన్నారు. అదేవిధంగారాష్ట్రవ్యాప్తంగా హైవేలకు లింక్ రోడ్లను దాదా పుగా 3000 కిలోమీటర్లు మంజూరును కేంద్ర ప్రభుత్వం చేసిందన్నా రు. హిందూపురం పార్లమెంట్ పరిధిలోని కోడికొండ చెక్పోస్ట్ నుండి శిర హైవే వరకు 1100 కోట్లతో రహదారి నిర్మాణం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కేశవ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ఆర్ హనుమంతప్పు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విక్టోరియా రాణి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చిదానంద నాయుడు ,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రంగయ్య గౌడ్, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు మెలవాయి నాగరాజు ,కిసాన్ మోర్చా జిల్లా మార్కెట్ యార్డ్ కన్వీనర్ సుబ్బరా యుడు ,టీచర్ సెల్ జిల్లా కన్వీనర్ లక్ష్మీనారాయణ, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ, ఆగళి మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపల్లి రవీంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు హనుమంత రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి శివ కుమార్ ,అమరాపురం మండల్ ప్రధాన కార్యదర్శి పాతప్ప ,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి రమేష్, అమరాపురం మండల అధ్యక్షులు బసవయ్య గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ ఎన్ హనుమంతు ,పట్టణ మాజీ అధ్యక్షులు శ్రీకాంత్, మడకశిర మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మెలవాయి నారాయణప్ప, పట్టణ ఉపాధ్యక్షులు భానుదాస్, విరుపాక్షి ,రమేష్, శ్రీధర్ రెడ్డి, రవీంద్ర, నాగభూషణ్ పాల్గొన్నారు.

# దళితుల న్యాయం కోసం చావడానికైనా సిద్ధం

## – ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ చైర్మన్ బిసిఆర్ దాస్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండల పరిధిలోని కురుగుంట పంచాయతీలో ఇళ్ల పట్టాలు పొందిన ఎమ్మార్పీఎస్ నాయకులు, దళితులకు న్యాయం కోసం చావడానికైనా సిద్ధమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ చైర్మన్ బిసిఆర్ దాస్ పేర్కొన్నారు. ఇటీవల అనంతపురం కలెక్టరేట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన బీసీఆర్ దాస్ జిల్లా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కురుగుంట పంచాయతీలో సర్వేనెం 41-1,41-3,41-3 బిలో 2010లో ఎమ్మార్పీఎస్ నాయకులకు పట్టాలిచ్చారని, అయితే ఆ పట్టాలను రెవిన్యూ అధికారులు రద్దు చేశారని తర్వాత తెలిసిందని, అప్పటినుంచి దళితులతో కలిసి పోరాటం చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆ భూమి పై వైసీపీ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కుమ్మక్కై ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తు న్నారని, పోరాడుతున్న తమపై చంపుతామని బెదిరింపులు పాల్పడుతు న్నారన్నారు. ఈ విషయంపై తాము రెండు నెలలకు పైగా పోరాడుతున్నా అధికారులు ప్రభుత్వంలో చలనం రాకపోవడంతో, చివరకు తాను ఆత్మహత్యకు ప్రయత్నించానని, నా దళిత ప్రజల న్యాయం కోసం చావడానికి కూడా వెనుకాడనని హెచ్చరించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి పట్టాలు పొందిన 278 మంది దళితులకు ఆ స్థలంలో సర్వేలు నిర్వహించి ఎవరి ఇండస్లాల వారికి అప్పగించాలని బీసీఆర్ దాస్ కోరారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న పల్లె

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన వాసుదేవరెడ్డి కుమార్తె వివాహ వేడుకకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. జగరా జుపల్లి క్రాస్, మహి శ్రీనివాస గార్డెన్స్ లో జరిగిన ఈ కార్యక్రమా నికి మాజీ మంత్రి పల్లెతో పాటు మండ లానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వ దించిన పల్లె శుభా కాంక్షలు తెలియజే శారు. అనంతరం నల్ల మాడ మండల కేంద్రా నికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ మైనార్టీ నాయకుడు బాబావలి కుమారుడి వివాహ మహోత్స వానికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. కదిరి గట్లు దగ్గర గ్రాండ్ ఈవెంట్స్ ఫంక్షన్ హాల్ లో జరిగినటువంటి ఈ కార్యక్రమానికి హాజరైన పల్లె నూతన వధూవ రులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# కందికుంట యశోదాదేవి ఇంటింటా ప్రచారం

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే పార్టీ కందికుంట వెంకటప్రసాద్ సతీమణి కందికుంట యశోద దేవి కదిరి పట్టణంలో గత వారం రోజులుగా ఇంటింటా ప్రచారాన్ని కొనసాగిస్తు న్నారు. బుధవారం 23వ వార్డు పరిధిలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో టిడిపి పార్టీ సైకిల్ గుర్తుకు ఓటేసి కందికుంట వెంకట ప్రసాద్ అత్యధిక మెజార్టీతో గెలిపించా లని కోరారు. ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన కలిగి ఉన్న నాయకుడు కందికుంట వెంకట ప్రసాద్ అని ఎమ్మెల్యే అయితే కదిరి పట్టణంతోపాటు నియోజకవ ర్గాన్ని అభివృద్ధి చేస్తారని ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ ఇనాయత్, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మాజీ కౌన్సిలర్ షౌకత్, అహమ్మద్ అలీ, తెలుగు యువత షేక్ బాబజాన్,సలాం బీడీ ఇస్మాయిల్,నాసిర్,మార్కెట్ గౌస్, బాబ్ జాన్, కటిక గౌస్, కైఫ్, ఇలియాజ్, పిరాన్, అజిముల్లాహ్, ఫారూఖ్,కిరణ్, లియాఖాత్, కాటంమనోజ్, ఖాతబ్, సులైమాన్, జేఎస్ మన్సూర్, మహిళ నాయకులు పర్వీన్ బాను, కౌన్సర్ సావి త్రిమ్మ, గంగా రత్నమ్మ, పీట్ల రమణమ్మ, ఉమా దేవి, ఫారీదా, ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.



# మార్చి 1 నుండి ఒంటిపూట బడులు నిర్వహించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎండ తీవ్రత ను దృష్టిలో ఉంచుకొని పాఠశాలలకు మార్చి 1 నుండే ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం "నాడు – నేడు" రెండవ విడత పాఠశాలల్లో నిర్మాణపు పనులు జరుగుతున్న నేపథ్యం లో విద్యార్థులు తరగతి గదులు లేక ఆరుబయట కూర్చోవడం జరుగుతోందని అన్నారు. మరికొన్ని పాఠశాలల్లో కనీస వసతులు లేకపోవడం వల్ల ఎండతీవ్రత కు విద్యార్థులు ఇబ్బందులు పడుతుండడం తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఎండతీవ్రత వల్ల విద్యార్థులకు ప్రమాదం జరగక ముందే ప్రభుత్వం మేలుకోవాలని అన్నారు. కేవలం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను మాత్రమే దృష్టిలో ఉంచుకొని తాము పాఠశాలలకు మార్చి 1 నుండి ఒంటి పూట బడులు నిర్వహించాలని అడుగుతున్నామని ప్రభుత్వానికి తెలియచేసారు.

# బుద్ధ యోగ హెల్త్ ఫౌండేషన్‌పై చర్యలు తీసుకోవాలి..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అధిక వేతనాలు ఆశ చూపి యోగ అధ్యాపకులని మోసం చేసిన బుద్ధ యోగ హెల్త్ ఫౌండేషన్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(అపస్ )అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, ప్రధాన కార్యదర్శి ఎర్రి స్వామి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సంస్థ నిరుద్యోగ యువతకు రెండు నెలలు యోగా శిక్షణ ఇచ్చి అనంతరం విద్యా కమిషన్ అనుమతితో వారిని పాఠశాలలో యోగా టీచర్లుగా నియమించి మొదటి నెల రూ. 34 వేల వేతనం ఇస్తామని తర్వాత రూ. 25 వేల ఇస్తామని చెప్పి విడతల వారీగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 17,00 మందికి పైగా పాఠశాలల్లో నియమించడం జరిగిందన్నారు. ఆరు నెలలుగా రూ. 25 వేలు కూడా ఇవ్వకుండా రూ. 17 వేల చొప్పున వారి ఖాతలో జీతం వేసి మిగిలినది పిఎఫ్ ఖాతాలో జమ చేస్తున్నట్లు చెబుతూ మోసం చేస్తున్నారని తెలిపారు. అయితే తాము మోసపోయామని గుర్తించిన అభ్యర్థులు నిలదీయడంతో ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని నిర్వాహకులు చెబుతున్నారన్నారు. దాదాపుగా 15 నెలల నుంచి ఈ వ్యవహారం సాగుతుందని గట్టిగా నిలదీస్తే వారిని ఫౌండేషన్ నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని అభ్యర్థులు తెలుపుతున్నారు. ప్రస్తుతం యోగా టీచర్లకు పూర్తిగా జీతాలు కూడా ఇవ్వడం లేదన్నారు. దాదాపుగా 8 నెలల నుండి అనంతపురం సత్యసాయి జిల్లాలలో యోగ టీచర్లు దాదాపుగా 200 మంది దాకా పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యోగ టీచర్ల సమస్యను పరిష్కరించి జీతాలు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు.

# అంత్యక్రియలకు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట ఆర్థిక సాయం



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని వంగపల్లి దళితవాడకు చెందిన కుల్లాయప్ప మృతి చెందాడు. స్థానిక నాయకులు కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా 12000 క్రియల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులకి ఆ నగదును టీడీపీ నాయకులు అందజేశారు. టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి మాధవరెడ్డి, నారా యణరెడ్డి, చామంతి వెంకటరమ ణ, పీజీ మల్లికార్జున, శంకర్ నాయుడు, కిష్టప్ప, చిన్నప్ప, సుధాకర్, రామచంద్ర, లక్ష్మీనారాయణ, రంగప్ప, రామసుబ్బు, ఆదెప్ప, లక్ష్మన్న, వెంకటరెడ్డి, శంకర తదితరులు నివాళులర్పించారు.

# నా స్థలాన్ని నాకు ఇప్పించి న్యాయం చేయండి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నా స్థలాన్ని కొందరు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, నేను వికలాంగుడని, నా స్థలాన్ని నాకు అప్పగించి న్యాయం చేయాలని అనంతపురం రూరల్ మండలం సదాశివన కాలనీ చెందిన అంకె లక్ష్మన్న అధికారులను కోరుతున్నాడు. ఈ సందర్భంగా లక్ష్మన్న మాట్లాడుతూ తాను ఆటో తోలుతూ జీవనం చేస్తు భార్య పిల్లలుని పోషించుకుంటున్నాన్నారు. నేను అనంతపురం రూరల్ మండలం పాపంపేటలో సర్వే నంబర్ 15 ఫ్లాట్ నెంబర్ 140 గల ఐదు సెంట్లు నివాస స్థలములోని రిజిస్ట్రేషన్ కలిగిన స్థలాన్ని తాను కొనుగోలు చేశానన్నారు. ఈ స్థలంలో అనంతపురం మండల సర్వేరు నాకు స్థలాన్ని సర్వే చేసి రిపోర్టు కూడా ఇచ్చారని. ఈ స్థలములోనికి కురవ నాగమణి అనే మహిళ సర్వే నెంబర్ 14/2 లో ఫ్లాట్ నెంబర్ 55 డిఫారం పట్టా అనంతపురం ఎమ్మార్వో డి గోవిందరాజులు జారీ చేశారని చూపిస్తూ నా స్థలములోనికి అక్రమ ప్రవేశం చేస్తుందని, ఈ డిఫారం గురించి ఆర్టిఐ యాక్ట్ ద్వారా నేను సమాచారం అడగగా డి ఫారం చెల్లదని అనంతపురం తాసిల్దార్ ఇండస్మెంట్ కాపీ ఇచ్చారని తెలిపారు. అయితే కురుబ నాగమణి వెంకటం పల్లి తండాకు చెందిన కేశవ నాయక్ అను గిరిజన నాయకుడు మరికొందరు వ్యక్తులు సహకారంతో తాను వికలాంగుని అని తక్కువ చూపుతో పై వారందరూ నాపైదౌర్జన్యం చేస్త నా భూమిని కబ్జా చేస్తున్నారని వాపోయాడు. దీనిపై జిల్లా అధికారులు అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని, సంబంధిత గిరిజన నాయకులు నుండి నాకు రక్షణ కల్పించాలని లక్ష్మన్న కోరుతున్నాడు.



## మందకృష్ణ మాదిగను కలిసిన కౌన్సిలర్ మల్లికార్జున

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడపత్రి పట్టణానికి వచ్చేసిన మంద కృష్ణ మాదిగను బుధవారం కౌన్సిలర్ మల్లికార్జున మర్యాదపూర్వక కలిశారు. మాదిగల పై జరుగుతున్న దాడులను వివరించారు. అలాగే గతంలో తన పై జరిగిన దాడిని, బనయించిన అక్రమ కేసులను మందకృష్ణ మాదిగకు వివరించినట్లు తెలిపారు. మందకృష్ణ మాదిగ జరిగిన అన్యాయాన్ని కేంద్ర పెద్దల దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చినట్లు కౌన్సిలర్ మల్లికార్జున తెలిపారు.

## శాస్త్రీయ విజ్ఞానంతోనే మానవ అభివృద్ధి సాధ్యం

**– రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :మానవ అభివృద్ధి అనేది శాస్త్రీయ విజ్ఞానంతోనే సాధ్యమవుతుందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.జనవిజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని నవోదయ కాలనీలోగల గిరిజన గురుకుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ కె.పార్వతి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. శాస్త్రీయ విజ్ఞానం అభివృద్ధి చెందినంత కాలం మానవ అభివృద్ధి జరుగుతూనే ఉంటుందని ఇప్పటినుంచి మీరు శాస్త్రీయ విజ్ఞానం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.సమాజంలోని ప్రజలను చైతన్యవంతులుగా చేయాలంటే శాస్త్రీయ విజ్ఞానంపై ప్రభుత్వాలు అవగాహన కల్పించాలని కానీ నేటి ప్రభుత్వాలు శాస్త్రీయవిజ్ఞానానికి ప్రాధాన్యత ఇవ్వకుండా ఆ శాస్త్రీయ విధానాలకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా బాధాకరమని జన విజ్ఞాన వేదిక నగర గౌరవ అధ్యక్షురాలు డా!!పి.ప్రసూన అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో జెవివి నగర అధ్యక్ష కార్యదర్శులు రామిరెడ్డి, వీరరాజు, నాయకులు గాంగేనాయక్, విజయలక్ష్మి, రామకృష్ణ, ప్రసాద్ రెడ్డి, ప్రసాద్, తిప్పేస్వామి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ పాఠశాలలో ఘనంగా జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ పరిధి లోని ఎరుకులవాం డ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ ఇంగ్లీష్ మీడియం పాఠశా లలో ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్ అధ్యక్షతన బుధ వారం జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు సోలార్ లైట్లు, వర్షం నీరు ఏ విధంగా నిల్వ చేయా లి, సురక్షిత తాగునీరు, ఆటోమేటిక్ లైట్స్, మైక్రోస్కోప్, డిసి మోటార్స్, వాటర్ సైకిల్, విండ్ మిల్ తదితర ప్రాజెక్టు నమూనాలు తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పై మంచి అవగాహన తెచ్చుకోవాలన్నారు. ఏదైనా కొత్తగా సైన్స్ ప్రాజెక్టు లు కనుగొని పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. కొత్త ప్రాజెక్టులు కనుగొన్న వారికి ప్రభుత్వాలు ఎంతో చేయూతని స్తున్నాయని తెలి పారు. శాస్త్రవేత్త సి.వి. రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజని, అందువల్ల ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం నిర్వహిస్తు న్నట్లు గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని శాస్త్రవే త్తలుగా ఎదిగి, దేశానికి మంచిపేరు తీసుకురా వాలని ఆకాంక్షించారు. అనంతరం పలువురు విద్యార్థులు సైన్స్ దినోత్సవం ప్రాముఖ్య త గురించి కొనియా డారు. ఇదే సంద ర్భంలో విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## షిరిడి సాయి పాఠశాలలో సైన్స్ డే

కదిరి, మేజర్ న్యూఃస: పట్టణంలోని శిరిడి సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు బుధవారం సైన్స్ ఫెయిర్ ను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కదిరి పాలి టెక్నికల్ కళాశాలప్రిన్సి పాల్ నారాయణ, అధ్యా పకులు నరసిం హులు, ప్రమోద్, పాఠశాల కరస్పాండెంట్ సురేష్ కుమార్ లు హాజర య్యారు. విద్యార్థులు సోలార్ పవర్, చంద్రయాం-3, వాల్కనో, న్యూ అగ్రికల్చర్ కల్టివేషన్ వాతావరణ కాలుష్య నివారణ, డ్రిప్ ఇరిగేషన్ లాంటి వివిధ రకాల పరికరాలను ఈ ప్రదర్శనశాలలో ఉంచారు. విద్యార్థులు తయారుచేసిన వివిధ నమూనాలను పరిశీలించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



## అభయం ఇచ్చి అందలం ఎక్కించవయ్య.. మిట్ట బండ ఆంజనేయ

మడకశిర మేజర్ న్యూస్: తొలిసారిగా రాజకీయంలో రాణించాలని అడుగిడాను ఆశీర్వదించి అభయం ఇచ్చి ఆదుకోవయ్యా మిట్ట బండ ఆంజనేయస్వామి అంటూ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ అభ్యర్థిస్తూ ప్రత్యేక పూజలు జరిపించిపూజలోపాల్గొన్నారు. మడకశిర పట్టణం పరిధిలోని భక్తుల కోర్కెలు ఈడేరుస్తూ కొంగుబంగారంగా విరాధిలతో వస్తున్న మిట్టబండ ఆంజనేయస్వామి ఆలయాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు ప్రస్తుత టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ తో కూడి ప్రత్యేక పూజలు జరిపించారు. మాఘ మాసం పరిష్కరించుకొని తమ ఆరాధ్య దైవాన్ని కొలుచుకోవడంలో భాగంగా మహిళలు పెద్ద ఎత్తున మంగళకర వాయిద్యాల నడుమ పట్టణంలో తీపి పిండి వంటకాలతో తయారుచేసిన జ్యోతులను నెత్తినెత్తుకొనిరామనామస్మరణలతో ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా దైవ దర్శనార్థం వచ్చిన మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆయన తనయుడు డాక్టర్ సునీల్ జ్యోతుల మూసుకుని వచ్చిన మహిళలను సాదరంగా ఆలయంలోకి ఆహ్వానిస్తూఅరాచక వైకాపా పాలన ఈ ఎన్నికల్లో కొట్టుకోపోవడానికి మీ వంతుగా ఓటు ద్వారా తనకు మద్దతు తెలపాలని కోరారు.రామరాజ్యం ముందుందని కావున ముఖ్యంగా నారీమణులు



ఈ ఎన్నికల్లో తొలి అడుగులు వేసి మీ కుటుంబ సభ్యులతో పాటు టిడిపి అండగా నిలవాలని చంద్రబాబును మరోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు.తద్వారా ఈ ప్రాంతమే కాకుండా రాష్ట్రం కూడా టిడిపి హయాంలో సుస్థిర సుభిక్ష పాలనలోప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దైవదర్శన కార్యక్రమంలోఉమ్మడి టిడిపి జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.